జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 70 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 94402 31967




# రెడ్ డేంజర్!

## ప్యాకెట్ ఫుడ్‌పై రెడ్ సిగ్నల్..!

- ఆహార భద్రత, ప్రమాణాల అధికార సంస్థ యోచన
- ఈ మేరకు కీలక సిఫారసులు చేసిన ఎన్ఐఎన్
- ఆహారంలోని అనారోగ్యకర పదార్థాలను బట్టి హెచ్చరికలు
- 'అధిక కొవ్వు', 'అధిక చక్కెర', 'అధిక ఉప్పు'అని స్పష్టంగా రాయాలని సూచన




**హైదరాబాద్:** ప్యాకెట్లలో లభించే ఆహార పదార్థాల నాణ్యత, వాటిపై వేసే ముందస్తు హెచ్చరిక ముద్రల విషయంలో భారత ఆహార భద్రత, ప్రమాణాల అధికార సంస్థకు (ఎఫ్ఎస్ఎస్ఏఐ) జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) అత్యంత కీలక సిఫార్సులను చేసింది. మరోవైపు ప్రజలు కొనుగోలు చేసే ప్యాకెట్ ఆహారాలలో చక్కెర, ఉప్పు, కొవ్వు పదార్థాలు ఏ మేరకు ఉన్నాయో ప్యాకెట్ ముందు భాగంలోనే స్పష్టంగా కనిపించేలా ముద్రించాలని న్యాయస్థానం గతంలోనే ఆదేశించింది. ఈ నేపథ్యంలో కేంద్ర సంస్థ ఆరు కోణాలు కలిగిన ఒక ఎరుపు రంగు గుర్తును ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఒకవేళ సదరు ఆహారంలో అనారోగ్యకర పదార్థాలు ఎక్కువగా ఉంటే.. ఆ ఎరుపు రంగు గుర్తు లోపల 'అధిక కొవ్వు', 'అధిక చక్కెర', 'అధిక ఉప్పు'అని స్పష్టంగా రాయాలని ఎన్ఐఎన్ ప్రతిపాదించింది. ముందస్తు హెచ్చరిక ముద్రల విషయంలో ఉన్నత న్యాయస్థానం విధించిన సమయం ముగియనున్న నేపథ్యంలో ఎన్ఐఎన్ ప్రతిపాదనలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**మొత్తం క్యాలరీలను లెక్కించాల్సిందే..**

కేవలం అదనంగా చేర్చే చక్కెర, కొవ్వులను మాత్రమే కాకుండా ఆ ఆహారంలో ఉండే మొత్తం క్యాలరీలు, మొత్తం చక్కెర, మొత్తం కొవ్వు ఆధారంగానే ఈ హెచ్చరిక గుర్తును నిర్ణయించాలని ఎన్ఐఎన్ స్పష్టం చేసింది. ఉదాహరణకు మార్కెట్లో దొరికే కొన్ని వేపుడు చిప్స్ ప్యాకెట్లలో అదనంగా చేర్చే చక్కెర చాలా తక్కువగా ఉండవచ్చు.

# బౌరంపేట దళితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు



బౌరంపేట్ దళితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. గురువారం ఆయన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దుండిగల్ గండి మైసమ్మ మండలం లోని బౌరంపేట ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక దళితులు సర్వే నెంబర్ 472 ఎర్రమన్ను బొందల స్థలాన్ని సందర్శించారు. అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన బౌరంపేట దళితులను ఉద్దేశించి ప్రసంగించారు.

# నకిలీ ఎక్స్ ఖాతా ఆధారంగా అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన సీఎం రేవంత్ రెడ్డి

## రూల్ 168 కింద సభా హక్కుల ఉల్లంఘన నోటీసు

**ఉప్పల్,సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి :** సెప్టెంబర్ 9, 2026న తెలంగాణ శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నకిలీ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలోని పోస్టును ఆధారంగా చేసుకుని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కె. చంద్రశేఖర్ రావు ప్రతిష్టకు భంగం కలిగించేలా నిరాధార ఆరోపణలు చేశారని, పవిత్రమైన శాసనసభను తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ శాసనసభ నియమావళి రూల్ 168 కింద సభా హక్కుల ఉల్లంఘన నోటీసు అందజేశారు. ఈ మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కలిసి అసెంబ్లీ సెక్రటరీ రెడ్ల తిరుపతి కి సభా హక్కుల ఉల్లంఘన నోటీసును అందజేశారు. చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి "బీఆర్ఎస్ అంతర్జాతీయ కార్యదర్శి సంధ్యారావు" పేరిట ఉన్నట్లు పేర్కొన్న నకిలీ ఎక్స్ ఖాతాలోని పోస్టును శాసనసభ లో చదివి వినిపించారని వారు తెలిపారు.



# గణేష్ నవరాత్రులకు పటిష్ట భద్రత




వికారాబాద్ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. ఈ నెల 14న వినాయక చవితి సందర్భంగా భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్ వెంకటాచారి, అదనపు ఎస్పీ రాజేష్ మీనాతో కలిసి గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. నిమజ్జనానికి రూట్ మ్యాపులు సిద్ధం చేసి, రహదారుల మరమ్మతులు పూర్తి చేయాలని, చెరువుల వద్ద బారికేడ్లు, భారీ క్రేన్లు, గజ ఈతగాళ్లు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జన సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా, విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది నవరాత్రుల నుంచి నిమజ్జనం వరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# హయత్‌నగర్‌లో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్ సీజ్

అనుమతులు లేకుండా యథేచ్ఛగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై మల్కాజ్గిరి సర్కిల్ 14 హయత్ నగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు.



# గురునానక్ క్యాంపస్‌లో జాతీయ స్థాయి క్రీడా పోటీలు!

**2026 పోటీలను ప్రారంభించిన ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ**

**తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల 91 జట్ల ఎంట్రీ**





**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి:** గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్ (జీఎన్ఐటీసీ), ఇబ్రహీంపట్నం, సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా, సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ దివంగత సర్దార్ తవీందర్ సింగ్ కోహ్లీ స్మారకార్థం నిర్వహిస్తున్న, సర్దార్ తవీందర్ సింగ్ కోహ్లీ జాతీయ స్థాయి క్రీడా పోటీలు--2026 గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 10 నుంచి 12 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలను గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ వైస్ ఛైర్మన్, యూనివర్సిటీ, హైదరాబాద్ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ ప్రారంభించారు. ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. హెచ్. ఎస్. సైనీ, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, న్యాయబద్ధంగా, సురక్షితంగా ఆడి, క్రీడాస్ఫూర్తిని కాపాడాలని డా. సైనీ సూచించారు. క్రీడలు, క్రీడా పోటీలంటే ఎంతో ఆసక్తి కలిగిన దివంగత సర్దార్ తవీందర్ సింగ్ కోహ్లీ స్మృతికి గుర్తుగా ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి మొత్తం 91 జట్లు పాల్గొంటున్నాయి. వాలీబాల్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్ బాలుర సింగిల్స్, బ్యాడ్మింటన్ బాలికల సింగిల్స్ మరియు టేబుల్ టెన్నిస్ బాలుర సింగిల్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. జీఎన్ఐటీసీ డైరెక్టర్ డా. ఎస్. శ్రీనాథ రెడ్డి స్వాగత ప్రసంగం చేయగా, అసోసియేట్ డైరెక్టర్ డా. రిషి సయల్ కృతజ్ఞతలు తెలిపారు. వేదికపై డా. బి. కేదార్‌నాథ్, అసిస్టెంట్ డైరెక్టర్ -- ఫస్ట్ ఇయర్ బీ.టెక్., డా. సందీప్ పాటిల్, డీన్-- ఐక్యూఏసీ పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీల నిర్వహణలో కన్వీనర్ మరియు ఫిజికల్ డైరెక్టర్ పి. ప్రభాకర్ కీలక పాత్ర పోషించారు. ప్రారంభ కార్యక్రమానికి వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు, కోచ్‌లు, రిఫరీలు, ఫిజికల్ డైరెక్టర్లు మరియు అధ్యాపకులు హాజరయ్యారు. గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలు, విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు వేదిక కల్పించడంతో పాటు క్రీడాస్ఫూర్తి, జట్టుగా పనిచేసే తత్వం, ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం

**బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి**



**చేవెళ్ల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):**అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం వీరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల--శంకర్‌పల్లి చౌరస్తాలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. పోరాటమే ఊపిరిగా, ధైర్యమే ఆయుధంగా ఐలమ్మ సాగించిన ఉద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అణచివేతకు తలొగ్గకుండా హక్కుల కోసం ఆమె చూపిన తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు శివకుమార్, శ్రీశైలం, బీజేపీ నాయకులు పిసరి శ్రీనివాస్ రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి గణేష్, జై సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి మున్సిపాలిటీలో రూ.1.55 కోట్లతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలలో సిసి రోడ్లకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గురువారం స్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం అన్నారు. శంకర్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తామని చెప్పారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2వ వార్డులో: రూ.70 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే 6వ వార్డులో: రూ.66 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. పాత పోలీస్ స్టేషన్ పక్కన రూ.19 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లారం వెంకటరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు మడపటి చంద్రమౌళి, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కాంత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ఆనంద్, సంధ్యారాణి అశోక్ కుమార్, గుండా గిరిజ చంద్రశేఖర్, లలితా మోహన్ రెడ్డి, ఉషా కిరణ్ విజయ్ కుమార్, ప్రశాంత్ అఖిల యాదిరెడ్డి గణేష్ పై ముద బేగం, చాకలి అశోక్ కో -ఆప్షన్ సభ్యులు, నాయకులు, అధికారులు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్**

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు**



**చేవెళ్ల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. ఐలమ్మ 41 వ వర్ధంతి సందర్భంగా చేవెళ్లలో రజక సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఐలమ్మ చేసిన పోరాటం, ధైర్యసాహసాలను నాయకులు స్మరించుకున్నారు. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నత్తి కృష్ణారెడ్డి, బ్యాగరి నరసింహులు, కనకమామిడి మల్ రెడ్డి, శివకుమార్, తలారి యాదయ్య, మాణిక్యం, అనంత్ రెడ్డి, ఊరడి రాంప్రసాద్, అత్తెలి భాస్కర్ రెడ్డి, మంగలి రాజు, కుమార్, జంగారెడ్డి, ఎదిరే రాములు, శ్రీశైలం, శంకరయ్య, మల్లేష్, బాలు, టిఆర్ఎస్ నాయకులు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**




**శంకరపల్లి సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి)** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గారి వర్ధంతి సందర్భంగా శంకరపల్లి పట్టణంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట పటిమ తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం లో పాల్గొన్న వారు శంకరపల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ , డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గోపాలరెడ్డి ,మునిసిపల్ వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, మండల మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరెడ్డి,చంద్రమౌళి , మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రమోహన్, మోకీల సర్పంచ్ శేకర్,కౌన్సిలర్లు ఆనంద్,సంధ్య రాణి అశోక్,గిరిజ శేకర్,లలిత మోహన్ రెడ్డి, ఉషాకిరణ్ విజయ్,ప్రశాంత్,అఖిల యాదిరెడ్డి,గణేష్,ఫైముదా బేగం సమ్మి,అశోక్ కో ఆప్షన్ సభ్యులు బాలకృష్ణ రెడ్డి ,రజని శ్రీనివాస్ ,మహమూద్, మొయిన్ ,మాజీ సర్పంచ్ ప్రకాష్ గుప్తా,మాజీ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు ప్రశాంత్,సర్తాజ్ నాయకులు పొడువు శ్రీనివాస్,గోపాల్,సత్యం, బాలకృష్ణ,రాంరెడ్డి,అనంత్ రెడ్డి రజక సంఘం నాయకులు పట్టణ కాంగ్రెస్ ,కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు

# అవసరమైతేనే మందులు..

**వరి రైతులకు శాస్త్రవేత్తల సూచనలు**



**చేవెళ్ల, సెప్టెంబరు 10(ప్రజా జ్యోతి):** పంటకు పురుగుల బెడద ఉన్నప్పుడే వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన పురుగు మందులను వినియోగించాలని టీఆర్‌కేవీ కో ఆర్డినేటర్, శాస్త్రవేత్త డా. రాజేశ్వర్‌రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో కుమ్మెర గ్రామంలో రైతు క్షేత్ర పాఠశాల నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటను పరిశీలించిన డా. రాజేశ్వర్ రెడ్డి.. పంటను ఆశించే పురుగులను ఎలా గుర్తించాలి? వాటివల్ల ఎలాంటి నష్టం జరుగుతుంది? నివారణ చర్యలేంటి? అనే అంశాలను రైతులకు వివరించారు. పంటను తరచూ పరిశీలిస్తూ పురుగుల ఉధృతిని గుర్తించాలని సూచించారు. అవసరం లేకుండా పురుగు మందులు పిచికారీ చేయొద్దని, సమగ్ర సస్యరక్షణ పద్ధతులతోనే చీడపీడలను నియంత్రించాలని స్పష్టం చేశారు. ఏఆర్ఎస్ తాండూర్ శాస్త్రవేత్త డాక్టర్ వై.భారతి మాట్లాడుతూ.. ఏలినో ప్రభావంతో ఏర్పడిన తేమ ఒత్తిడిని తట్టుకునేందుకు పొలంలో తేమను కాపాడుకోవడంతో పాటు సమతుల్య పోషక యాజమాన్యం పాటించాలన్నారు. పురుగు, తెగుళ్ల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు.

ఐపీఎం కిట్ల పంపిణీ

కార్యక్రమంలో చేవెళ్ల ఏడీఏ సురేష్‌బాబు రైతులకు ఐపీఎం కిట్లను పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్, విస్తరణ అధికారులు బాల కోటేశ్వరరావు, గాయత్రి, రైతులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లా ఆనంద్ నియామకం

**విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని పోరాటం**

**ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఆనంద్**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తానని ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఆనంద్ పేర్కొన్నారు.

విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, విద్యార్థి హక్కుల కోసం ముందుండి ఉద్యమిస్తున్న రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ ఘాన్సీమియగూడకు చెందిన జిల్లా ఆనంద్ ను ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆనంద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ స్వామికి, అక్బర్ కి, రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్ కు, అలాగే తన రాజకీయ ప్రస్థానంలో ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి నాకు హోదా కాదు అని విద్యార్థుల కోసం మరింత బాధ్యతగా పనిచేసే అవకాశం కల్పించిందన్నారు. విద్యార్థుల సమస్య ఎక్కడ ఉంటే అక్కడ నా గొంతు వినిపిస్తుందని, విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాను అని జిల్లా ఆనంద్ స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఎస్ యూఐని మరింత బలోపేతం చేసి, ప్రతి కళాశాలలో విద్యార్థుల సమస్యలపై పోరాడే బలమైన నాయకత్వాన్ని నిర్మిస్తామని ఆయన తెలిపారు.



# రాకొండలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ



**దోమ సెప్టెంబర్ 10 ( ప్రజాజ్యోతి ) :** మండల పరిధిలోని రాకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాకు సంబంధించిన పరిశీలన, అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా అధికారులు ఓటర్ల వివరాలను పరిశీలించి, అర్హత కలిగిన ఓటర్ల వివరాలను నమోదు చేశారు. ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ అనంతయ్య, పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి, సూర్య రిపోర్టర్ బద్రి, వి. సురేందర్ ఆంజనేయులు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 12న జియోహాట్‌స్టార్ మరియు డిస్నీ ఛానల్‌లో ప్రీమియర్

**హైదరాబాద్ ప్రజాజ్యోతి** యోస్టార్ కిడ్స్ & ఫ్యామిలీ పోర్ట్‌ఫోలియో తన తాజా ప్రదర్శన 'జంగిల్ టేల్స్ విత్ మోగ్లీ' ద్వారా అందరికీ సుపరిచితమైన మోగ్లీ పాత్రను కొత్త హాస్యభరిత రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. ప్రముఖ కథకు స్లాప్‌స్టిక్ కామెడీ శైలిలో రూపొందిన ఈ సిరీస్ వినోదంతో పాటు నాస్టాల్జియాను కూడా అందించనుంది. ఈ సిరీస్ సెప్టెంబర్ 12, 2026 మధ్యాహ్నం 2 గంటలకు జియోహాట్‌స్టార్ మరియు డిస్నీ ఛానల్లో ప్రీమియర్ కానుంది. జియోస్టార్ హిందీ ఇంగ్లీష్ ఎంటర్‌టైన్‌మెంట్ బిజినెస్ (స్ట్రీమింగ్, టీవీ స్టూడియోస్) హెడ్ అలోక్ జైన్ మాట్లాడుతూ, "కొన్ని పాత్రలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి, తరతరాలకు అనుబంధంగా ఉంటాయి. మోగ్లీ అలాంటి పాత్రలలో ఒకటి. 'జంగిల్ టేల్స్ విత్ మోగ్లీ' ద్వారా 'ది జంగిల్ బుక్'లోని చిరస్మరణీయ ప్రపంచాన్ని నేటి పిల్లలు, కుటుంబాలకు అనుగుణంగా కొత్త హాస్యం, శక్తి, భావోద్వేగాలతో మళ్లీ ఆవిష్కరించాలనుకున్నాం. ఈ కథ దేశవ్యాప్తంగా పిల్లలు, కుటుంబాలను ఒకచోట చేర్చి కలిసి ఆస్వాదించే శక్తిని కలిగి ఉందని మేము విశ్వసిస్తున్నాం." అని అన్నారు.




# నర్కూడ ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి కృషి

నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్

గ్రామపంచాయతి నిధులతో ఇందిరమ్మ కాలనీలో బోరు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని నర్కూడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ అన్నారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు గురువారం గ్రామపంచాయతీ నిధులతో కాలనీలో మంచినీటి బోరు వేయించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ నీరటి మహేష్ ముదిరాజ్ కలిసి ఆయన మాట్లాడారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు 60 చదరపు గజాల చొప్పున ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇచ్చిందన్నారు. కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంచినీరు , విద్యుత్ సౌకర్యం కల్పించాలని కాలనీ ప్రజలు తమకు విజ్ఞప్తి చేశారని తెలిపారు. దీంతో ప్రజల అవసరాల మేరకు కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగానే కాలనీలో నీటి సమస్య పరిష్కారం కోసం బోర్ వేయించడం జరిగిందని తెలిపారు. గతంలో కాలనీకి రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయంపై సదరు వ్యక్తులతో మాట్లాడి 30 ఫీట్ల రోడ్డు విడిపించడం జరిగిందన్నారు. రోడ్డు ఏర్పాటు కారణంగా శంషాబాద్ ప్రాంతానికి సులభమైన రాకపోకలకు అవకాశం ఏర్పడిందన్నారు. త్వరలోనే కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారం చేసి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు. కాలనీ ప్రజలు మాట్లాడుతూ కాలనీలో బోరు వేయించినందుకు సంతోషం వ్యక్తం చేస్తు సర్పంచ్ కు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్ , వార్డు సభ్యులు విష్ణు ముదిరాజ్, వినోద్ కుమార్, చౌట రాజు, నాగరాజు, వెంకటయ్య, నాయకులు అశోక్, వెంకట్, లక్ష్మణ్ రావు,దేవేందర్, జగన్, శ్రీనివాస్, విష్ణు, మహేష్ బాబు, భాస్కర్, వీఆర్ఏ నీరటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చందిప్ప గ్రామంలో అర్ధరాత్రి చోరీ కలకలం - వృద్ధురాలిపై కత్తితో దాడి

**శంకర్ పల్లి: సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి )** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం చందిప్ప గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోరీ కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, రాత్రి సుమారు 12.10 గంటల ప్రాంతంలో నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలోని ఒక ఇంట్లోకి చొరబడి చోరీకి యత్నించారు. ఇంట్లో ఉన్న వృద్ధురాలు గమనించి కేకలు వేయడంతో, దుండగులు ఆమెపై కత్తితో దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యారు. వెంటనే గ్రామస్తులు వృద్ధురాలిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వృద్ధురాలి కేకలు విన్న చుట్టుపక్కల వారు వెంటనే అక్కడికి చేరుకొని, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే శంకర్ పల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధితురాలిని వివరాలు అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. నలుగురు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని, త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. గ్రామంలో రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని, తాళం వేసిన ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నట్లు కనిపిస్తే వెంటనే డయల్ 112 కు లేదా శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని పోలీసులు గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనతో చందిప్ప గ్రామంలో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.



# ప్రభుత్వ భూముల చెరువుల కబ్జాకు కాంగ్రెస్--బీఆర్ఎస్ హయాంలోనే బీజం.

పీర్జాదిగూడ,మేడిపల్లి డివిజన్ల లో చెరువు భూముల పరిరక్షణకు బీజేపీ పోరాటం.

హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలన

**మేడిపల్లి(ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ-10 డివిజన్‌లో మేడిపల్లి ప్రభుత్వ భూములు, చెరువు బఫర్‌జోన్ పరిరక్షణపై బీజేపీ నాయకులు చేపట్టిన పోరాటానికి స్పందన లభించింది. సర్వే నంబర్ 28లో ఉన్న సుమారు 15 ఎకరాల 28 గుంటల ప్రభుత్వ స్థలంలో చెరువును ఆనుకుని ఉన్న బఫర్‌జోన్ భూములపై అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు జరుగుతున్నాయంటూ బీజేపీ నాయకులు పలుమార్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో హైడ్రా అధికారులు గురువారం మేడిపల్లి ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ మేడిపల్లి డివిజన్ అధ్యక్షులు జమ్ముల ప్రభాకర్ రెడ్డి గారు, దీజేపీ రాష్ట్ర నాయకులు బండారు పవన్ రెడ్డి గారు ,బీజేపీ జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డి గారు, గారు లు ప్రభుత్వ భూముల పరిస్థితిని అధికారులకు వివరించారు.



బీజేపీ నాయకుల ఆరోపణల ప్రకారం.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సర్వే నంబర్ 28 పరిధిలోని ప్రభుత్వ భూముల్లో సుమారు ఏడు ఎకరాల మేర భూమి మాయమైనట్లు, చెరువులో మట్టి పోసి కొందరు వ్యక్తులు కమర్షియల్ పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ భూముల పరిరక్షణపై నిర్లక్ష్యం కొనసాగిందని వారు ఆరోపించారు. అదేవిధంగా సర్వే నంబర్ 29లో కొంత మంది కన్స్ట్రక్షన్ పేరుతో నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ భూములు, చెరువు బఫర్‌జోన్‌లను కాపాడాల్సిన అధికారులు గతంలో పట్టించుకోకపోవడం వల్లే ఆక్రమణదారులకు ధైర్యం వచ్చిందని బీజేపీ నాయకులు విమర్శించారు. "ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వాలే ఆక్రమణలకు పరోక్షంగా అవకాశం కల్పిస్తే ప్రజా ఆస్తులు ఎక్కడ మిగులుతాయి?" అని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల పాలనలో ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ విషయంలో జరిగిన నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చెరువు బఫర్‌జోన్, ప్రభుత్వ భూముల్లో జరిగిన ఆక్రమణలు, మట్టి పూడ్చివేతలు, నిర్మాణాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా అధికారులను కోరారు. ప్రభుత్వ భూమిని ఒక్క గజం కూడా ఆక్రమించకుండా కాపాడే వరకు బీజేపీ తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మేడిపల్లిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటనతో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై చర్యలు తీసుకుంటారనే ఆశాభావం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

# బషీరాబాద్ మహిళా సమాఖ్య 18వ సర్వసభ సమావేశం

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించాలి

వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి





**బషీరాబాద్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల సమాఖ్య భవనంలో గురువారం మండల సమాఖ్య 18వ సర్వసభ సమావేశాన్ని నిర్వహించారు. ఏపీఎం పద్మారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి, బ్యాంకు మేనేజర్‌తో పాటు సంబంధిత అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. 2025-26, 18వ వార్షిక నివేదికను ఇచ్చిన అప్పులు వసుళ్ల గురించి లాభాలు ఎంత వచ్చినాయి అని వాటి గురించి వివరంగా చదవడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని వాటిని సకాలంలో చెల్లిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రుణాలను సద్వినియోగం చేసుకొని చిన్నతరహా పరిశ్రమలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆదాయాన్ని పెంచుకోవాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబ, సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. బ్యాంకు రుణాలు, మహిళా సంఘాల కార్యకలాపాలు, పొదుపు తదితర అంశాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యదర్శి సంపూర్ణ, కోశాధికారి స్వాతి, బ్యాంకు మేనేజర్లు, సీసీలు కృష్ణ, సేవ్య నాయక్, భీమ్నాయక్, అంపన్న, జగదీష్, వివిధ గ్రామ అధ్యక్షులు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంసీ కమిషనర్‌కు విత్తన గణేష్ విగ్రహం అందజేసిన చిర్ర రవీందర్ యాదవ్

పర్యావరణ పరిరక్షణకు విత్తన గణేష్ ప్రోత్సాహం



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా. జి. సృజనను తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు చిర్ర రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి విత్తన గణేష్ విగ్రహాన్ని అందజేశారు.పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా గణేష్ ఉత్సవాల్లో మట్టి, విత్తనాలతో రూపొందించిన విగ్రహాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.విగ్రహాల నిమజ్జనం అనంతరం విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా ఎదిగే విధంగా రూపొందించే విత్తన గణేష్ పర్యావరణ హితమైన సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని చిర్ర రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నేతలు మిద్దెల మల్లారెడ్డి, గంగారాం,సంగారెడ్డి ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలి

ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని

నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి

నార్సింగ్ సర్కిల్ కార్యాలయంలో మట్టి గణపతులను పంపిణీ చేసిన డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోన్ లోని నార్సింగ్ సర్కిల్ పరిధిలో 1200 పర్యావరణ రహితమైన మట్టి వినాయక విగ్రహాలను నార్సింగ్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి గురువారం సర్కిల్ కార్యాలయంలో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, పర్యావరణహితంగా నిర్వహించాలని సూచించారు. ఆసక్తి గల భక్తులు ఎవరైనా ఉంటే సర్కిల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచిన ఇట్టి మట్టి విగ్రహాల కోసం సంప్రదించాలని కోరారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతులనే ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడడంలో భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మున్సిపల్ అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

సెప్టెంబర్ 30 వరకు అవకాశం




**చేవెళ్ల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, చేవెళ్లలో నిర్వహిస్తున్న డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాల గడువును సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు కో--ఆర్డినేటర్ కె. సూర్యనారాయణ తెలిపారు. 2026--27 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరేందుకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులు, సమాన అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే డిగ్రీ రెండో, మూడో సంవత్సరం విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. చేవెళ్ల, పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9908640914 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

# ,ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**కేశంపేట సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** తెలంగాణ వీర వనిత సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వీరవనిత ఐలమ్మ అణగారిన వర్గాల హక్కుల కోసం వెట్టి చాకిరి విముక్తి ఆమె చేసిన పోరాటం చిరస్థాయిగా నిలుస్తుందని చర్చించుకున్నారు కార్యక్రమంలో సిఐ నరహరి సింగిల్ విండో డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి గ్రామ సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్ గ్రామ కార్యదర్శి విద్యావతి యారం భాస్కర్ రెడ్డి నాయకులు పసుల నరసింహ యాదవ్ రమణయ్య గౌడ్ చాకలి రాములు పగడాల ఆంజనేయులు వెంకటపురం శ్రీనివాసులు సి నర్సింలు ఆలుగొండ శ్రీనివాసులు వెంకటాపురం ,బాలరాజు సోమరాజు రాజు తట్టేపల్లి రమేష్ చాకలి రమేష్ తో పాటు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు

# కొలన్ సులోచన మృతికి సురేష్ రెడ్డి,మంత్రి సత్యనారాయణ సంతాపం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాతృమూర్తి, కీ.శే. కొలన్ సులోచన నిన్న అకాల మరణం చెందడంతో, గురువారం ఆయన నివాసానికి పలువురు ప్రముఖులు విచ్చేసి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా లిలిసుభాష్ నగర్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మరియు సూరారం మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ కొలన్ హన్మంత్ రెడ్డి పరామర్శించి, సులోచనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సులోచన మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సీఎంర్ఫ్ ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని షాపూర్‌నగర్‌లో మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్ ) ద్వారా మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు రమేష్, గాయత్రి, సత్తార్, సైదారత్న, హేమలత, సంగీత, ప్రకాష్, నవత, శంకర్ తదితరులకు మంజూరైన మొత్తం రూ.4,20,000 విలువైన చెక్కులను ఈరోజు షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నిరుపేదలు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో సీఎంఆర్ఎఫ్ కీలకంగా నిలుస్తోందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిమ్మి దేవేందర్, బుచ్చిరెడ్డి, బాలప్ప, యంసాగర్, మోతే శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు ముదిరాజ్, ఆర్వ వెంకట్ రమణ, శ్రీరాములు,సలీం, చందు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, సలీం, శంకర్ గౌడ్, చోటు, రఘు, రాజి రెడ్డి, రామగిరి రాకేష్,రిజ్వాన్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు..

# జొన్నబండ కాలనీల అభివృద్ధికి మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్‌నాథ్ క్షేత్ర పరిశీలన



**అల్వాల్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** జొన్నబండలోని గ్రీన్‌ల్యాండ్ కాలనీ, శ్రీనివాసిక కాలనీల్లో డ్రైనేజీ, రోడ్ల మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ఎక్స్ కార్పొరేటర్, రాజ్ జితేందర్‌నాథ్ గురువారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.డీఈ మహేష్, ఎంఎంసీ అధికారులు, హెచ్‌ఎండ బ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజర్ సుజయ్‌లతో కలిసి ప్రతిపాదిత డ్రైనేజీ లైన్ అలైన్‌మెంట్, ఆర్‌సీసీ డ్రెయిన్ అవసరాలు, ఔట్‌లెట్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు, ప్రతిపాదిత రోడ్డు పనులను పరిశీలించారు. కాలనీల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అంచనా వేసి, సాంకేతికంగా సాధ్యమైన పరిష్కారాలను గుర్తించేందుకు ఈ పరిశీలన కీలకంగా మారింది.ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు శ్రీనివాస్, విజయ్, సుమన్, అంజయ్య తదితరులు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటామని రాజ్ జితేందర్‌నాథ్ హామీ ఇచ్చారు.

# సమాజంలో మార్పు కోసం ప్రయత్నించాలి

## వైపీసీ సమావేశంలో ఆకునూరి మురళి




హైదరాబాద్ సమాజంలో మార్పు కోసం, అవినీతి లేని సమాజం కోసం ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి అన్నారు. గురువారం సోమాజిగూడ యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాలలో అవినీతి రోజురోజుకు పెరిగిపోతుందని, ప్రశ్నించే వారు, నిజాయితీ పరులు తగ్గిపోవడం బాధపడాల్సిన విషయం అన్నారు. ప్రభుత్వాలను ఎన్నుకుంటున్న ఓటర్లకు కనీసం నాణ్యమైన విద్య, మంచి వైద్యం అందించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు, పాలకులు మారినా ప్రజల రాతలు మారడం లేదన్నారు. రాష్ట్రంలో, దేశంలో మంచి సమాజం కోసం, ఒక మార్పు కోసం నిజాయితీపరులంతా ముందుకు వచ్చి ఒక ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం మా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ప్రజల అభివృద్ధిని, పాలనను నేటి పాలకులు గాలికొదిలేసి అధికారం కోసం ప్రాకులాడుతున్నారన్నారు. ఒక ప్రశ్నించే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైపీసీ గ్రేటర్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, మహిళా అధ్యక్ష, కార్యదర్శులు గీతారెడ్డి, స్వప్న రాగి, సభ్యులు ప్రదీప్ రెడ్డి, కొమటి రమేశ్ బాబు, వరికుప్పల గంగాధర్, బత్తిని రాజేష్, శరత్, రాజామ్మద్, అక్షయ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జోష్‌తో.. కొత్త లక్ష్యాలతో!

## చేవెళ్ల డిగ్రీ కాలేజీలో ఫ్రెషర్స్ డే







**చేవెళ్ల, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, చేవెళ్లలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని, సమయపాలన పాటిస్తూ స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. సరైన నిర్ణయాలు తీసుకుంటూ క్రమశిక్షణతో చదువుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి శాంతి సాగర్ మాట్లాడుతూ.. 5 డబ్ల్యూస్ (వాట్, వై, వెన్, వేర్, హూ) ప్రాధాన్యతను వివరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు ప్రాక్టికల్ స్కిల్స్ పెంచుకోవడం చాలా అవసరమన్నారు. విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌ల ద్వారా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్‌బాబు, డా. ఎం.ఎ. మాలిక్ మాట్లాడుతూ.. కాలేజీలో అందుబాటులో ఉన్న వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమబద్ధమైన ప్రణాళికతో చదివి లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కొత్త విద్యార్థుల ఉత్సాహంతో కాలేజీ ప్రాంగణం సందడిగా మారింది. కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకానికి చిరునామాగా సరికొత్త శోభతో ట్రస్ట్ ఇన్ కాష్ జ్యువెలరీ ప్రారంభం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** ప్రజలకు మరింత చేరువగా,సరికొత్త ఆభరణాల వేదికగా ట్రస్ట్ ఇన్ కాష్ జ్యువెలరీ అందుబాటులోకి వచ్చింది.సంస్థ రెండవ కార్యాలయాన్ని సీఈఓ బాలు సీ.పీ చందానగర్ కాంగ్రెస్ సీనియర్ నేత మంజుల రఘునాథ్ రెడ్డి కలిసి ఘనంగా ప్రారంభించారు.సంస్థ కార్యాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాలు సీ.పీ మాట్లాడుతూ వినియోగదారుల నమ్మకాన్ని ప్రధానంగా తీసుకుని నాణ్యత,పారదర్శకత, మెరుగైన సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఎప్పుడైనా వచ్చి తమ యొక్క బంగారాన్ని మా ట్రస్ట్ ఇన్ కాస్ట్ జ్యువెలరీలో మార్కెట్ ధరకే అమ్ముకోవచ్చని తెలిపారు, మీ బంగారం ప్యూరిటీ తెలుసుకునేందుకు జర్మన్ టెక్నాలజీకి సంబంధించిన ఒక మిషన్ను అందుబాటులో ఉంచామని మీరు ఎప్పుడైనా వచ్చి ప్యూరిటీ ను చూసుకోవచ్చని ప్రతి వినియోగదారుడికి సంతృప్తికరమైన సేవలు అందించేందుకు సంస్థ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని పేర్కొన్నారు. ఆభరణాల రంగంలో నూతన ప్రమాణాలను నెలకొల్పే దిశగా ట్రస్ట్ ఇన్ కాష్ జ్యువెలరీ ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో చైర్మన్ ఆఫీస్ మురళి,పాన్ ఇండియా బిజినెస్ హెడ్ కార్తీక్, తెలంగాణ బిజినెస్ హెడ్ తంగరాజు,రీజనల్ మేనేజర్ విశ్వేశ్వర్,బ్రాంచ్ మేనేజర్ శ్యామ్, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ లక్ష్మణ్, బిడ్డర్ రవీందర్,షాప్ ఓనర్స్ సిరాజ్ ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దొరల గడీలను ఎదిరించిన వీరనారి ఐలమ్మ

## సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్

## చాకలి ఐలమ్మకు విప్లవ జోహార్లు



**చేవెళ్ల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** భూమి, భుక్తి, పేదల విముక్తి కోసం పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరీ, దొరల దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ ధైర్యంగా పోరాడారని తెలిపారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 3 వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని, 4 వేల గ్రామాలకు విముక్తి లభించిందన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఈ పోరాటానికి ఉందన్నారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, పుచ్చలపల్లి సుందరయ్య, షేక్ బందగి, భీం రెడ్డి నర్సింహారెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మల్లు స్వరాజ్యం తదితర కమ్యూనిస్టు యోధులు పోరాటాన్ని నడిపించారని పేర్కొన్నారు. రైతాంగ సాయుధ పోరాటంతో సంబంధం లేని బీజేపీ, ఆర్ఎస్ఎస్ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నవాజ్, ఉపాధ్యక్షులు రాజు, సురేష్, రమేష్, శ్రీశైలం, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు.

# వన్ వార్డ్ ఎవరీ డే క్షేత్రస్థాయి పర్యటన ప్రజలతో ముఖాముఖి

## సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, సర్కిల్ అధికారులు ఆర్ డబ్ల్యు ఏ ప్రతినిధులతో కలిసి శేరిలింగంపల్లి జోన్, శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్ వార్డులో క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ స్థానిక నివాసులతో నేరుగా మాట్లాడి,వార్డులోని ప్రధాన పౌర అవసరాలను సమీక్షించారు. స్టార్మ్ వాటర్ డ్రైన్లు, వీధి దీపాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, ఆక్రమణల తొలగింపు మరియు తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలు, అవసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా గణేష్ చతుర్థి వేడుకలను పర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్రోత్సహిస్తూ,స్థానికులకు మట్టి గణేష్ విగ్రహాలను కూడా పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు.ప్రజలు లేవనెత్తిన సమస్యలపై అవసరమైన చర్యలు చేపట్టాలని,వార్డు అభివృద్ధికి ప్రతిపాదించిన పనులను వేగవంతం చేసి స్థానిక నివాసులకు మెరుగైన పౌర సదుపాయాలు అందేలా చూడాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై,వార్డు స్థాయిలోని పౌర అవసరాలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, సంబంధిత విభాగాల సమన్వయంతో వాటి పరిష్కారానికి సీఎంసీ చర్యలు కొనసాగిస్తోంది.

# అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు ముమ్మరం




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ అనధికార నిర్మాణాలను నియంత్రించి,భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించే దిశగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని మూడు జోన్లలో క్షేత్రస్థాయి తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కొనసాగుతున్నాయి అని మున్సిపల్ అధికారులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి,నిర్దేశిత విధానాల ప్రకారం చర్యలు చేపడుతున్నారు.నేటి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల్లో 15 అనధికార నిర్మాణాలను గుర్తించగా,17 కూల్చివేతలు చేపట్టారు.9 నోటీసులు జారీ చేశారు.అనధికార నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో గుర్తింపు,పరిశీలన అనంతరం సంబంధిత కేసుల్లో తదుపరి చర్యలు చేపట్టారు.నేటి కూల్చివేతల్లో శేరిలింగంపల్లి జోన్‌లో 5, కూకట్‌పల్లి జోన్‌లో 4,కుత్బుల్లాపూర్ జోన్‌లో 8 ఉన్నాయి.గుర్తించిన అనధికార నిర్మాణాలపై నిరంతర క్షేత్రస్థాయి పర్యవేక్షణ కొనసాగించాలని,ప్రతి కేసును నిర్దేశిత విధానాల ప్రకారం తదుపరి చర్యలకు తీసుకెళ్లాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల అమలులో సంబంధిత బృందాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భవన నిర్మాణ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా చూడడంతో పాటు, అనధికార నిర్మాణాలపై సీఎంసీ తనిఖీలు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు నిరంతరం కొనసాగనున్నాయి.

# శంషాబాద్ లో దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు శిబిరం

**ప్రభుత్వం నుండి వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు, వినికిడి పరికరాలు, బ్రెయిలీ కిట్లు, ఎమ్మార్ కిట్లు పంపిణీ చేసినందుకే శిబిరం**

**రంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ పరిధి లోని శంషాబాద్ డివిజన్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్ లీ గురువారం దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా సహాయ పరికరాలు అందించేందుకు ప్రత్యేక గుర్తింపు మరియు వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారిఎస్. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమగ్ర శిక్ష సహిత విద్య విభాగం ఆధ్వర్యంలో, సీఎంఓ బత్తిని వెంకటేష్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలున్న పిల్లలు మానసిక, శారీరక ఎదుగుదలతో పాటు సమాజంలో స్వతంత్రంగా ఎదిగేందుకు ప్రభుత్వం వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు, వినికిడి పరికరాలు, బ్రెయిలీ కిట్లు, ఎమ్మార్ కిట్లు ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. ఈ పరికరాల కోసం అలించో సహకారంతో అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టామని పేర్కొన్నారు. ఈ శిబిరంలో శంషాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, శంషాబాద్ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి, సహిత విద్య వనరుల ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, దివ్యాంగ పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10నుండి 17వరకు వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి )** సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలోషాపూర్ నగర్ లోతెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిలితెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల ఆశయ సాధన కోసం పాలకవర్గాల దోపిడి పై ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు నిజాం. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కావాలని వెట్టి చాకిరి నుండి ప్రజల విముక్తి కోసం దొరల. నిజాం రజాకార్ సైన్యాలకు ఎదురొడ్డి పోరాడిన వీర వనిత చిట్యాల ఐలమ్మ 41 వ వర్ధంతి సందర్భంగా షాపూర్ నగర్ భవన నిర్మాణ కార్మికుల అడ్డా దగ్గర వీరనారి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలపురం రాజశేఖర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూస్వాములు జమీందార్లు జాగిర్దారులకు వ్యతిరేకంగా మట్టి మనుషులే సాయుధులై భూమి బుక్తి వెట్టి చాకిరి విముక్తి కొరకు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు సెప్టెంబర్ 10 నుండి 17 వరకు జయప్రదంగా నిర్వహించాలని అన్నారు తెలంగాణ సాయుధ పోరాట కాలంలో పుట్టని కొన్ని రాజకీయ పార్టీలు నేడు దాని వారసులమని ,అది హిందూ ముస్లింల పంచాయతీగా మార్చి చరిత్రను వక్రీకరించడానికి మతోన్మాద శక్తులు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని విమర్శించారు ఈ వక్రీకరణలను తిప్పి కొట్టాలన్నారు నాటి తెలంగాణ సాయుధ పోరాట వారసులు ముమ్మాటికి కమ్యూనిస్టులేనని అన్నారు భూస్వాముల ఆధీనంలో ఉన్న పది లక్షల ఎకరాల మిగులు భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టుల దేనని అన్నారు సాయుధ పోరాటంలో 4,000 మంది తమ ప్రాణాల్ని తృణప్రాయంగా అర్పించి 3000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు స్థాపించిన



పోరాట చరిత్రను. ముస్లిం రాజు పై హిందువుల విజయం గా వక్రీకరించే పనిలో బిజెపి కొన్ని మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తున్నాయని అలాంటి వాళ్ల కుట్రలను పోరాట వారసత్వం కలిగిన తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు లింగస్వామి పార్టీ నాయకులు అంజయ్య బి సత్యం స్వాతి కరుణాకర్ కే శీను తిమ్మప్ప కనకయ్య శ్రీశైలం సత్యం కృష్ణ లక్ష్మీనారాయణ బీరయ్య తదితరులు పాల్గొన్నారు

# బౌరంపేట దళితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు--ఎంపీ ఈటెల రాజేందర్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి )** బౌరంపేట్ దళితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.
గురువారం ఆయన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దుండిగల్ గండి మైసమ్మ మండలం లోని బౌరంపేట ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక దళితులు సర్వే నెంబర్ 472 ఎర్రమన్ను బొందల స్థలాన్ని సందర్శించారు. అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన బౌరంపేట దళితులను ఉద్దేశించి ప్రసంగించారు. బౌరంపేట్ మాజీ సర్పంచ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ అధ్యక్షతన ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా వ్యవసాయం జీవనాధారంగా చేసుకొని జీవించిన దళితులకు ప్రభుత్వం ఏ పరిహారం ఇవ్వకుండానే అసైన్మెంట్ స్థలాలను వాపస్ తీసుకోవడం ధర్మం కాదని అన్నారు. దుండిగల్ లో అసైన్మెంట్ స్థలాలను ప్రభుత్వం తీసుకుంటున్న ప్రస్తుత తరుణంలో ప్రతి ఎకరాకు అసై నీకు 700 గజాల స్థలాన్ని అభివృద్ధి చేసి ప్రభుత్వం ఇవ్వడానికి ఒప్పుకుందని అన్నారు. అలాగే బౌరంపేట్ లో సర్వే నెంబర్ 472 లో కూడా ఇదే విధానాన్ని పాటించి ప్రతి ఎకరా నుండి అసైనీదారులకు 1000 గజాల స్థలాన్ని అన్ని హక్కులతో అసైన్ మెంట్ దారులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బౌరంపేట దళితులకు ప్రభుత్వం నుండి పరిహారంగా భూమి పొందే వరకు ఎవరు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్



ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్ల వివక్ష చూపవద్దని న్యాయంగా వారికి అందాల్సిన నష్టపరిహారం ఇప్పించేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. సభకు అధ్యక్షత వహించిన బౌరంపేట మాజీ సర్పంచ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ మాట్లాడుతూ ఇంతవరకు సర్వేనెంబర్ 472లో వ్యవసాయం చేసుకుని కుటుంబాన్ని నెట్టుకొచ్చిన వారు నేడు ప్రభుత్వం వ్యవసాయం చేయకుండా ఆపడంతో ఉపాధిని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఊరికి ఒక్కో న్యాయం చేయవద్దని, దుండిగల్ అసైనీదారులకు ఏమాదిరిగా పరిహారం ఇస్తున్నారో అదే మాదిరిగా ప్రతి ఎకరాకు ఒక వెయ్యి గజాలు స్థలాన్ని దళితులకు కూడా ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. సమావేశంలో బిజెపి దుండిగల్ సర్కిల్ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు నల్ల రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగారెడ్డి లు ప్రసంగించారు. కార్యక్రమంలో బౌరంపేట్ సర్వే నెంబర్ 166 కు చెందిన అసైని దారులు కూడా హాజరై తమకు కూడా ఎలాంటి పరిహారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించలేదని ఈటెల రాజేందర్ కు ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 166 లో మొత్తం 450 ఎకరాలు స్థలం ఉండగా అందులో పోలీస్ డిపార్ట్మెంట్ కు 50 ఎకరాలు, స్మశాన వాటికకు 10 ఎకరాలు, డంపింగ్ యార్డ్ కు 10 ఎకరాలు, డబల్ బెడ్రూమ్స్ ఇళ్లకు 10 ఎకరాలు కేటాయించినట్లు వారు ఎంపీ ఈటెల రాజేందర్ కు వివరించారు. సుమారు 140 ఎకరాలు ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్న రైతుల అదుపులో భూమి ఉన్నట్లు తెలిపారు. దీంతో సర్వే నెంబర్ 166 అసైన్మెంట్ దారులకు కూడా న్యాయం జరిగే వరకూ పోరాటం చేద్దామని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు. కార్యక్రమానికి బౌరంపేట దళితులు వందలాదిగా హాజరయ్యారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ఈ సమావేశానికి రానున్నారని ప్రచారం జరిగిన ఆయన ఈ సమావేశానికి రాలేదు. ఈ సమావేశంలో బౌరంపేట దళిత నేతలు డప్పు కృష్ణ, బాలా గారి నరసింహ, కొమ్ము యాదయ్య, చింతకింది రమేష్, చింతకింది ముత్తమ్మ, కొమ్ము వీరయ్య, బలగారి మల్లేష్, చింతకింది రాము లమ్మ, అగ్గి నరసింహ, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

# దళిత ద్రోహి కేసీఆర్

**కేసీఆర్ ఫామ్ హౌస్ సంప్రోక్షణపై మండిపడ్డ**

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కొత్తూరు మండల అధ్యక్షుడు పెంటనోళ్ల ఆంజనేయులు**

**అడుగడుగునా దళితులను అవమానిస్తున్న కేసీఆర్ కు మళ్ళీ ఫామ్ హౌసే గతి**

**కొత్తూరు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** తెలంగాణ మలిదశ ఉద్యమంలో దళితులను ముఖ్యమంత్రి చేస్తానని ఆశపెట్టి.. తీరా అధికారం చేతిలోకి రాగానే తన దొర బుద్ధిని చూపించిన కేసీఆర్ ను ప్రజలు ఫామ్ హౌస్ కు పరిమితం చేసినా ఆయన తీరు మారలేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కొత్తూరు మండల అధ్యక్షుడు పెంటనోళ్ల ఆంజనేయులు అన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బి.ఆర్.ఎస్ నేతల తీరును నిరసిస్తూ దళితులు ఫామ్ హౌస్ వద్ద డప్పులు వాయించడం, తదనంతరం ఆ పార్టీ నేతలు పసుపుతో సంప్రోక్షణ చేపట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గురువారం కొత్తూరు పార్టీ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ సెల్ విభాగాల నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. “దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేదు. దళిత బంధు కొందరికే ఇచ్చి మాలోమాకు గొడవలు పెట్టారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ దళితుడు కావడంతోనే కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. చిన్న దొరలు సైతం అసెంబ్లీలో అడుగు పెట్టడం ఇష్టం లేకనే స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి సభా సమయాన్ని వృధా చేశారు. నిజంగా వీరికి రాష్ట్ర ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ నియమాలు పాటించేవారు. ఇక, ఫామ్ హౌస్ సంప్రోక్షణ చూస్తుంటే దళితులపై వారికున్న అభిప్రాయాన్ని చెప్పకనే చెబుతోంది. అంతలా దళితులు అంటే ఇష్టం లేనివారు వారి ఓట్లు మాత్రం ఎలా స్వీకరిస్తారు. మా ఓట్లతో కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు మైలపడ్డారు కాబట్టి వెంటనే రాజీనామా చేయాలి..” ఆయన డిమాండ్ చేశారు. దళితులకు వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధాపూర్ సర్పంచి బసు నాయక్,మండల కార్యదర్శి పబ్బే వెంకటేశ్,బాలరాజు, ఏఎంసీ కొర్ర రవి,ప్రధాన కార్యదర్శి బాబు,పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.





# మట్టి గణపతిని పూజిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**ప్రతి ఒక్కరూ బాధ్యతగా మట్టి గణపతిని పూజించాలి**

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**




**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం” అనే సందేశంతో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వినియోగాన్ని తగ్గించి, మట్టితో తయారు చేసిన గణనాథులను పూజించేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించవచ్చని కలెక్టర్ తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.

# నిరసనను కెమెరాలో చూపించడం లేదని.. కెమెరాకే నేరుగా సందేశం ఇచ్చిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి )** శాసనమండలిలో తమ నిరసనను కెమెరాల్లో చూపించడం లేదని.. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వినూత్నంగా నిరసన తెలిపారు. ఎమ్మెల్సీ చింతపండు నవీన్ మాట్లాడుతున్న సమయంలో పక్కనే కూర్చొని, జేబులో నుంచి పేపర్ తీసి కెమెరాకు కనిపించేలా చూపిస్తూ బామ్మర్దికి అమృత్ టెండర్లు తమ్ముడికి రావిర్యాల భూములు రైజింగ్ అనుముల ఫ్యామిలీఅంటూ నిరసన వ్యక్తం చేశారు. నిరసన కెమెరాలో కనిపించగానే.. వెంటనే కెమెరాను అటువైపు నుంచి తిప్పేసిన మండలి సిబ్బంది కెమెరాలు తిప్పినా.. బీఆర్ఎస్ ప్రశ్నించే గొంతుకను మాత్రం ఆపలేరు!

# రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు కె. గౌతమ్‌కుమార్**

**కలెక్టర్‌తో ట్రెసా నూతన కార్యవర్గం భేటీ**





**చేవెళ్ల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ కుమార్ జిల్లా కలెక్టర్ నారాయణ్‌రెడ్డిని కోరారు. నూతనంగా ఎన్నికైన తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) రాష్ట్ర అధ్యక్షుడు కె. గౌతమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎల్. రమణ్‌రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ నారాయణ్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్‌తో చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అధికారుల సహకారం అందించాలని కోరారు. నూతన కమిటీని కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి, ట్రెసా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మ రాములు, సంయుక్త కార్యదర్శులు బోయిని కృష్ణయ్య, వాణి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జనార్దన్, తహసీల్దార్లు ఎండీ అన్వర్, నాగయ్య, టి. సైదులు, డిప్యూటీ తహసీల్దార్లు జంగయ్య, ప్రియాంక, కార్యవర్గ సభ్యులు సరిత, విక్రమ్ రెడ్డి, పాండు, నవీన్, శ్రీనయ్య, సురేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఆర్ ఫౌండేషన్, కొండాపూర్ లో మహా శాస్త్రవేత్త డా ఎలవర్తి నాయుడమ్మ జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** మహా శాస్త్రవేత్త ఎలవర్తి నాయుడమ్మ జయంతి వేడుకలు సి.ఆర్. ఫౌండేషన్, కొండాపూర్ లోని వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఫౌండేషన్ చైర్మన్ డా.కె.నారాయణ, అధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే, ఉపాధ్యక్షులు కంభంపాటి అజయ్ కుమార్, కార్యదర్శి పి.జె.చంద్రశేఖర్,మాజీ ఎమ్మెల్సీ,కార్యదర్శి పి. సంధ్యా కుమారి,కోశాధికారి ఒ వృద్ధాశ్రమం డైరెక్టర్ వి. చెన్న కేశవ రావు,ఇతర సభ్యులు డా.నాయుడమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు డా. నాయుడమ్మ చేసిన అమూల్యమైన సేవలను గుర్తుచేసుకున్నారు.డా.ఎలవర్తి నాయుడమ్మ ప్రముఖ భారతీయ రసాయన ఇంజనీర్,శాస్త్రవేత్త,తోలు సాంకేతికత (లెదర్ టెక్నాలజీ) రంగంలో మార్గదర్శకుడు అని కొనియాడారు. ఒక సాధారణ గ్రామీణ నేపథ్యం నుండి ఎదిగి,సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ని అంతర్జాతీయ గుర్తింపు పొందిన సంస్థగా తీర్చిదిద్దారని, పరిశోధనను పరిశ్రమ గ్రామీణాభివృద్ధితో అనుసంధానించారని తెలిపారు.సి.ఎస్.ఐ.ఆర్. డైరెక్టర్ జనరల్ గా మరియు జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ గా ఆయన స్వయం సమృద్ధి, దిగుమతి ప్రత్యామ్నాయం మరియు ఎగుమతి వృద్ధిని ప్రోత్సహించారు. ఆయన విస్తృతంగా పరిశోధనా పత్రాలు ప్రచురించారు. టానింగ్ ప్రక్రియలలో విప్లవాత్మక ఆవిష్కరణలు చేశారు. ఐక్యరాజ్యసమితి సంస్థలకు కన్సల్టెంట్ గా ఆయన ప్రపంచవ్యాప్తంగా తోలు పరిశ్రమల అభివృద్ధికి సహాయపడ్డారు.1971లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించబడిన ఆయన,1985లో ఎయిర్ ఇండియా ఫ్లైట్ 182 బాంబు దాడిలో విషాదకరంగా మరణించారు.పేదల కోసం సైన్స్ పట్ల ఆయనకున్న నిబద్ధత, స్వావలంబన భారతదేశంపై ఆయన దృష్టి నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో వృద్ధాశ్రమ సలహా కమిటీ సభ్యులు ఎన్ రాజేంద్ర రావు, వి సాంబశివరావు, తమ్మారెడ్డి తాన్య, ఐదు కళ్ళు అరుణకుమారి, సి ఆర్ పాలీ క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ .కూనంనేని రజని, సి ఆర్ పాలి క్లినిక్ సిఓ



కంభంపాటి విజయలక్ష్మి, సి ఆర్ పాలి క్లినిక్ సిఓ దామరచర్ల శ్రీనివాసరావు,మహిళా సంక్షేమ కేంద్ర డైరెక్టర్ జోశభట్ల కల్పన,మహిళ సంక్షేమ కేంద్ర సభ్యులు వయ్యకంటి లలిత,ఉష శ్రీనివాస్ నాయుడు, ఆరుట్ల మమత,సి ఆర్ ఫౌండేషన్ జనరల్ బాడీ సభ్యులు వెల్లంకి అనిల్ కుమార్, ప్రొఫెసర్ బుర్రి రంగారెడ్డి,నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ సురేష్ బాబు,మల్లంపాటి సుజాత మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, వృద్ధాశ్రమ మేనేజర్ శ్రీనివాస్,ఆశ్రమ వాసులు, మహిళా కేంద్ర విద్యార్థినిలు,హోమ్ కమిటీ సభ్యులు మల్లంపాటి వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ డివిజన్ గోల్డెన్ తులిప్ కాలనీలో వన్ డే వన్ వార్డు కార్యక్రమంలో

**ఎమ్మెల్యే గాంధీ,మున్సిపల్ కమిషనర్ జి సృజన,**

**మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్**





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ కాలనీలో వన్ డే -- వన్ వార్డు కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్, సీఎంసీ మున్సిపల్ కమిషనర్ సృజన,శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్, డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్, హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం శ్రీహరి,మేనేజర్ అరుణ్ గారుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.వన్ డే--వన్ వార్డు కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలు,బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాలనీలలో,బస్తిలలో తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, రోడ్లు, మౌలిక వసతులు తదితర సమస్యలను స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తెలిపిన సమస్యలను అధికారులు పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు.ఈ సందర్భంగా రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి గణపతి ప్రతిమలను కాలనీవాసులకు పంపిణీ చేశారు.కార్యక్రమానికి స్థానిక కాలనీవాసులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను నేరుగా అధికారులకు వివరించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వన్ డే -- వన్ వార్డు కార్యక్రమం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గాంధీ,మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి విద్యా సాగర్ రెడ్డి, కాకి నిర్మల,షేక్ చాంద్ పాషా,రాజేష్ యాదవ్, శ్రీనివాస్ చౌదరి,సుద్దపల్లి విజయ్ కృష్ణ, బాల్ రెడ్డి, తిరుపతి యాదవ్, రజనీకాంత్,ముప్పిడి మోహన్ బాబు, శివ కుమార్,విజయ్ శర్మ,దాసరి కృష్ణ, గిరిధర్,ఎస్వియన్ రాజు,బారేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, సురేందర్, సత్యనారాయణ, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్, కొల్లూరి మధు ముదిరాజ్, గొల్లెం యాదగిరి,అబేద్ అలీ,గిరి గౌడ్,సత్తిబాబు, డా.శివకుమార్,జానయ్య,తోట విజయలక్ష్మి, అధికారులు,స్థానిక నాయకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులకు పటిష్ట భద్రత

**ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు**

**డీజేలకు అనుమతి లేదు**

**కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ స్నేహ మెహ్రా**






**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. ఈ నెల 14న వినాయక చవితి సందర్భంగా భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్ వెంకటాచారి, అదనపు ఎస్పీ రాజేష్ మీనాతో కలిసి గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. నిమజ్జనానికి రూట్ మ్యాపులు సిద్ధం చేసి, రహదారుల మరమ్మతులు పూర్తి చేయాలని, చెరువుల వద్ద బారికేడ్లు, భారీ క్రేన్లు, గజ ఈతగాళ్ళు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జన సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా, విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది నవరాత్రుల నుంచి నిమజ్జనం వరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ నిమజ్జనం రోజున ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి గణేష్ మండపం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, రాత్రి వేళల్లో మండపాల వద్ద వాలంటీర్లు ఉండేలా చూసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటుతో రాకపోకలకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూరు, డీఆర్వో స్వర్ణలత, వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ ఉత్సవ కమిటీల సభ్యులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ --- ?2,75,000 విలువైన ఎల్ఓసి చెక్‌ను మంజూరు చేయించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ప్రగతినగర్‌కు చెందిన గొల్ల అశోక్ యాదవ్ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్నారు. ఈ విషయం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి (ఎల్ఓసి) ద్వారా ?2,75,000/- ఆర్థిక సహాయం మంజూరు చేయించారు.ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ద్వారా మంజూరైన ?2,75,000/- విలువైన ఎల్ఓసి చెక్‌ను భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి గొల్ల అశోక్ యాదవ్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి, అవసరమైన సహాయం అందేలా ఎల్లప్పుడూ కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దర్శన్ యాదవ్ , వికాస్ యాదవ్ , సమ్మయ్య మరియు గొల్ల అశోక్ యాదవ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూస్వామ్య పెత్తందారీ దోపిడీని అడ్డుకున్న వీరనారి ఐలమ్మ...

**చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం...**

**సీపీఐ రాష్ట్ర నాయకులు కావలి నరసింహ**

**సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా ఐలమ్మ వర్ధంతి**



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో, ఇబ్రహీంపట్నంలోని ఐలమ్మ చౌరస్తాలో, ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకులు కావలి నరసింహ మాట్లాడుతూ... భూస్వామ్య, పెత్తందారీ దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పేదలు, రైతులు, కూలీల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు నీలమ్మ, సీపీఐ మండల కార్యదర్శి కావలి సురేష్, మున్సిపల్ సీపీఐ కార్యదర్శి బండి నరసింహ, పోల్కంపల్లి గ్రామ కార్యదర్శి గుండ్ల శీను తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

**మున్సిపల్ చైర్పర్సన్ సమత వెంకట్ రెడ్డి**



**చేవెళ్ల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** హక్కుల సాధనకు వీరనారి చాకలి ఐలమ్మను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ సమత వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలకు చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని తెలంగాణ పౌరుషాన్ని పోరాటాన్ని, త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని చూపిన గొప్ప పోరాట యోధురాలని పేర్కొన్నారు. మహిళలు ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శైలజ ఆగి రెడ్డి, కరికే మీనాక్షి సత్యనారాయణ, మద్దెల శ్రీనివాస్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, రజక సంఘం నాయకులు జంగయ్య, శ్రీనివాస్ అశోక్, అమర్, మల్లేష్, శ్రీనివాస్, గిరి, ప్రవీణ్, ఆనంద్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి కార్యక్రమం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది

**రజకర్ల పాలనకు వ్యతిరేకంగా పోరా డిన వీరవనిత చాకలి ఐలమ్మ జిల్లా ప్రధాన కార్యదర్శి రజక మోత్కరు వెంకటేష్**



**కోల్కచర్ల మండలం (ప్రజా జ్యోతి)** సెప్టెంబర్ 10 తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక, బహుజన బిడ్డ, (చాకలి చిట్యాల ఐలమ్మ 41 వ వర్ధంతి కుల్కచర్ల మండల రజక సంఘం మండల అధ్యక్షులు అధ్యక్షులు టి రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టన కోసం స్థలం వద్ద పెద్దల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది లి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు పి ఎ సి ఎస్ చైర్మన్ బోల్సని భీమ్ రెడ్డి ఏఎంసి చైర్మన్ బిఎస్ఆంజనేయులు సర్పంచ్ వర్వాళ్ళ అంజిలయ్య మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్ దిశ కమిటీ మెంబర్స్ జానకిరామ్ మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ జిల్లా నాయకులు గదే మహిపాల్ జలీల్ భాయ్ పాల రాఘవేందర్ రెడ్డి డైరెక్టర్స్ ఆనందం ఎల్లయ్య భరత్ రెడ్డి కృష్ణయ్య ఉప సర్పంచ్ మలే విజయ్ కుమార్ వార్డ్ మెంబర్స్ వినోద్ కుమార్ లాలు సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్ గదే వెంకటేష్ ప్రజా ప్రతినిధులు రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ పౌరుషానికి ప్రతీక.... వీరనారి చాకలి ఐలమ్మ ఆధిపత్యానికి, అహంకార ధోరణులకు వ్యతిరేకంగా... పేద బడుగు అణగారిన వర్గాల హక్కులకై పోరాడి, తెలంగాణ తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ గారి వర్ధంతి నివాళులు రజక సంఘం నాయకులు లక్ష్మయ్య వెంకటయ్య గోపాల్ భీమయ్య రాజు గోపి కృష్ణయ్య అంజలయ్య బాలు తిరుపతి వెంకటేష్ మొదలగు వాళ్ళు పాల్గొనడం జరిగింది

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**రూ.14 వేల కోట్ల బకాయిలతో విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం – బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, డీఎస్పీ ఆధ్వర్యంలో ధర్నా**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, డీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల విద్యా హక్కును కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం వికారాబాద్ ఎంఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కో–కన్వీనర్ మల్లికార్జున్, వెంకటేష్, అడ్వకేట్ రాజేందర్ గౌడ్‌తో పాటు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# హామీల అమలు కోరుతూ అల్వాల్‌లో బీఆర్ఎస్ నిరసన

**మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్**



**అల్వాల్, సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్పా? అని తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలని అడిగినందుకు అరెస్టులు చేయడం ద్వారా ప్రజా ఉద్యమాలను అణచివేయలేరని ఆయన స్పష్టం చేశారు. హామీల అమలు కోసం ప్రజల తరపున తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు, పలు వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం అల్వాల్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ ఆందోళన నిర్వహించారు. నిరసన నేపథ్యంలో అల్వాల్ పోలీసులు నందికంటి శ్రీధర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉందన్నారు. ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్న నాయకులను, కార్యకర్తలను అరెస్టులు చేయడం ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. హామీల అమలు జరిగే వరకు ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని, అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలను చేపడతామని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీల అమలు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు. అరెస్టులకు భయపడేది లేదని, ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ నిరసన, అరెస్టుల్లో టీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, డిల్లీ పరమేష్, మోసిన్, సాజిద్, ఎల్. సురేష్, మంద శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్,తుర్కయంజాల్ సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కు ఎలిమినేటి వినతి

**అబ్దుల్లాపూర్ మెట్టు** సెప్టెంబరు 10 ( ప్రజాజ్యోతి): తొర్రూర్,తుర్కయంజాల్ 53,56 డివిజన్ ల పరిధిలో దీర్ఘకాలంగా నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి జీహెచ్ఎంసీ ఆదిబట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని ఆయన కోరారు.

**స్వీపింగ్ మెషిన్ ఏమైంది?**

సర్కిల్ పరిధిలో రోడ్ల పరిశుభ్రత కోసం కేటాయించిన మెకానికల్ స్వీపింగ్ మెషిన్ గత కొన్నేళ్లుగా అందుబాటులో లేకపోవడంతో రోడ్లపై దుమ్ము, ధూళి పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎలిమినేటి.నరసింహారెడ్డి ఆరోపించారు.గతంలో బీజేపీ ఆధ్వర్యంలో ఈ సమస్యపై ధర్నా నిర్వహించినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని అన్నారు.ఇప్పటికైనా స్వీపింగ్ మెషిన్‌ను పునరుద్ధరించి రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని డిమాండ్ చేశారు.దోమల బెడదకు అడ్డుకట్ట వేయాలి తొర్రూర్, తుర్కయంజాల్ ప్రాంతాల్లో మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోవడం, పలు చోట్ల మురుగునీరు, నిల్వ నీరు ఉండటంతో దోమల బెడద తీవ్రంగా పెరిగిందని తెలిపారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వెంటనే ఫాగింగ్, యాంటీ లార్వా స్ప్రేయింగ్ చేపట్టాలని కోరారు.ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్య వైఖరిని వీడి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని నరసింహారెడ్డి డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించకుంటే ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బచ్చిగళ్ల రమేష్, కొండ్రు పురుషోత్తం, సురేష్ నందగిరి, యతెల్లి శేఖర్‌రెడ్డి,సాయి తదితరులు పాల్గొన్నారు.



# పీఆర్టీయూ మండల ఎన్నికల్లో హోరాహోరీ పోరు

**అధ్యక్షుడిగా ఎం. రవీందర్ విజయం**

**ప్రధాన కార్యదర్శిగా కె. భీమప్ప ఎన్నిక**





**బషీరాబాద్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి:** బషీరాబాద్ మండల పీఆర్టీయూ ఎన్నికలు గురువారం కృష్ణ మందిర్ ఫంక్షన్ హాల్‌లో హోరాహోరీగా నిర్వహించారు. మండల అధ్యక్ష పదవికి జి. చంద్రశేఖర్, ఎం. రవీందర్ పోటీ పడగా, చంద్రశేఖర్‌పై ఎం. రవీందర్ విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి పదవికి కె. భీమప్ప, జనార్ధన్ పోటీ పడగా కె. భీమప్ప ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం నూతన మండల అధ్యక్షుడు ఎం. రవీందర్ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనకు మద్దతుగా నిలిచిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కె. భీమప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులందరి సహకారంతో పీఆర్టీయూను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పిఆర్టియు అధ్యక్షుడు నరసింహారెడ్డి, వికారాబాద్ జిల్లా పిఆర్టియు అధ్యక్షుడు, కడియాల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటరెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్, ఈశ్వర్ గౌడ్ శ్రీధర్ రెడ్డి, సాజిదా బేగం, భీమ్ రెడ్డి, అయుపాషా వీరేశం శ్రీనివాస్ గౌడ్, నాగరాజ్,హీర్య నాయక్, వివిధ పాఠశాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం





**బషీరాబాద్, సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతకింది వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఇట్టి వార్త తెలుసుకొని కాశీంపూర్ సర్పంచ్ హరిత రాఘవేందర్5000, ఆర్బిఎల్ శ్రీనివాసరెడ్డి5000, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ 5000, మల్కన్ గిరి సర్పంచ్ నగేష్ 5000, రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. పలువురు రాజకీయ నాయకులు కూడా ఆర్థిక సాయం అందించినట్లు సమాచారం,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, అంజలయ్య, నర్సింలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# లింగవ్వ అంత్యక్రియలకు మానవత్వం చాటిన దేవనూర్ సర్పంచ్ ఆర్థిక సాయం అందజేత.



**యాలాల సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** యాలాలమండలంలోని దేవనూర్ గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధురాలు లింగవ్వ మృతి చెందగా, ఆమె కుటుంబం అంత్యక్రియలు నిర్వహించేందుకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు మానవత్వం చాటుకున్నారు. వెంటనే స్పందించిన సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు, లింగవ్వ కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరికి కష్టం వచ్చినా తమ వంతు సహాయం చేస్తామని, పేద ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. సర్పంచ్ చేసిన సహాయంపై గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏం సి డైరెక్టర్ మంత్రి వెంకటయ్య, బోడ్కా మల్లేశం ,మెట్లీ కృష్ణ, గుడ్ల చంద్రయ్య,మాల నర్సిములు, సంగేమ్ రవి, బోడ్కా శ్రీను, గుడ్ల సుభాష్,కృష్ణ, మొహమ్మద్, సురేష్ గ్రామతులు తదితరులు ఉన్నారు.

# 66 ఏళ్ల వృద్ధుడు అదృశ్యం




**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతిన):** బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 66 ఏళ్ల పి. పోచయ్య అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సెప్టెంబర్ 6న ఉదయం 10 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన పోచయ్య తిరిగి ఇంటికి రాలేదు.కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. వయస్సు, ఆరోగ్య సమస్యల కారణంగా తరచూ విషయాలను మర్చిపోతుంటారని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసుల పరిశీలనలో సెప్టెంబర్ 6న ఉదయం 10:13 గంటలకు ఓల్డ్ బోయిన్‌పల్లిలోని కల్లు కాంపౌండ్ సమీపంలో ఆయన సీసీటీవీ కెమెరాల్లో చివరిసారిగా కనిపించినట్లు గుర్తించారు. ఈ ఘటనపై పోచయ్య కుమార్తె పాతుల శ్రావణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. పోచయ్య ఆచూకీ తెలిసిన వారు బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# ప్రజాకవి కాళోజీ జీవితం-సాహిత్యం పై విద్యార్థి సదస్సులు



**ఉప్పల్, సెప్టెంబర్ 10,ప్రజాజ్యోతి** డా.కె.విజయ్ కుమార్ ఆత్మగౌరవానికి, ప్రజాస్వామ్య విలువలకు ప్రాణం పోసిన కాళోజీ నారాయణరావు ఆత్మగౌరవ ప్రతీకగా నిలుస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ ఐక్యూఏసి సమన్వయ కర్త డాక్టర్,ఆర్ సిహెచ్ సత్యనారాయణ పేర్కొన్నారు. పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మొదటి సెమిస్టర్ తెలుగు విద్యార్థులు ప్రజాకవి కాళోజీ జీవితం, సాహిత్యం పై విద్యార్థి సదస్సులు నిర్వహించారు. తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ కాళోజీ మార్గం ఇప్పటి తరానికి అనుసరణీయమని, కాళోజీ తెలంగాణలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాల్లో పాల్గొని ప్రజాపక్షం వహించినట్లు తెలిపారు. వందేమాతరం ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సైతం పాల్గొన్నట్లు గుర్తు చేశారు. కాళోజీ రాసిన కవిత్వమంతా నా గొడవ సంపుటిలో చేర్చబడ్డాయని, అలాగే తన రచనలతో ప్రజలను చైతన్యం చేసినట్లు చెప్పారు. తెలంగాణ భాష, సంస్కృతులపట్ల కాళోజీకి ఎనలేని అభిమానమని, నా గొడవ నిజానికి ప్రజలందరి గొడవ అని స్పష్టం చేశారు. ముక్కు సూటితనం, నిక్కచ్చితనం కాళోజీ కవిత్వంలో కనిపిస్తాయని, అందుకే ఇప్పటి తరం విద్యార్థు లంతా కాళోజీని చదవాలని సూచించారు. కాళోజీ ప్రజాకవి కాబట్టే ఆయన కవితాపంక్తులు ప్రజల నాలుకలపై నాట్యంచేశా యని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ కాళోజీ తెలంగాణ రాష్ట్ర సాకారం కోసం మరణం వరకు తపించిపోయారని, ఆయన మరణానంతరం తన పార్థివ శరీరాన్ని మెడికల్ కాలేజీకి ఇవ్వడంతోనే అయన అంకితభావం తెలుస్తోందని కొనియాడారు. తెలుగు వారు గా పుట్టి తెలుగురాదని ఇంగ్లీషులో సకిలించే వారంటే కాళోజీ అసహ్యించుకునే వారని, దీని వల్ల ఆయన భాషాభిమానం వెల్లడి అవుతోందని అన్నారు. కార్యక్రమంలో పి.విజయ్ కుమార్ తదితర అధ్యాపకులు మొదటి సెమిస్టర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరంలో 'సెంటర్ కోర్ట్ పికిల్‌బాల్ లీగ్ ' రెండో సీజన్



**ఖైరతాబాద్,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ నగరంలో క్రీడా ఉత్సాహాన్ని నింపిన 'సెంటర్ కోర్ట్ పికిల్‌బాల్ లీగ్' (సీసీపీఎల్) రెండో సీజన్ మళ్లీ భాగ్యనగరానికే చేరుకోనుందని నిర్వాహకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుకెట్ వేదికగా ఈ నెల 3 నుంచి 6 వరకు నిర్వహించిన ఫ్రాంచైజీ యజమానుల వీకెండ్, సీజన్–2 ఆటగాళ్ల వేలం ప్రక్రియ విజయవంతంగా ముగిసిందన్నారు. గత ఏడాది 'హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్' (హెచ్‌పీఎల్) పేరిట 8 ఫ్రాంచైజీ జట్లతో ప్రారంభమైన ఈ టోర్నీ ఇప్పుడు 'సీసీపీఎల్'గా మరింత ఆకర్షణీయంగా రెండో సీజన్‌కు సిద్ధమైంది. లీగ్ అక్టోబర్ 17 నుండి ప్రారంభమవుతుందన్నారు.

– ఆరు వారాల్లో రెండో సీజన్ :

– లీగ్ ప్రస్థానం హైదరాబాద్‌లోనే ప్రారంభమైంది. ఇక్కడి నుంచే ఫ్రాంచైజీ ఆధారిత పికిల్‌బాల్ లీగ్ సామర్థ్యాన్ని గుర్తించాం. తొలి సీజన్ అనుభవాలతో రెండో సీజన్ ను మరింత వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాం" అని సెంటర్ కోర్ట్ స్పోర్ట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సహ వ్యవస్థాపకుడు యశ్వంత్ బియ్యాల తెలిపారు. మరో సహ వ్యవస్థాపకుడు విక్రాంత్ రావు మాట్లాడుతూ.. ఆటగాళ్ల రిటెన్షన్లు, ప్రీ–ఆక్షన్ పిక్స్ ద్వారా ఈ సీసన్‌లో ఫ్రాంచైజీల వ్యూహాలు ఏ విధంగా ఉండబోతున్నాయో స్పష్టమైందని పేర్కొన్నారు. పుకెట్‌లో వేలం ప్రక్రియ పూర్తి కావడంతో లీగ్ ప్రారంభానికి ఆరు వారాల సమయం ఉంది. జట్లన్నీ సమాయత్తమవ్వడానికి ఇది సరైన సమయమని నిర్వాహకులు వెల్లడించారు.

# జల మహోత్సవ కార్యక్రమంలో సర్పంచ్

వడ్డే శరణమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జల సంరక్షణపై అవగాహన



**బషీరాబాద్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి:** బషీరాబాద్ మండలం కొర్విచెడు గని గ్రామంలో గురువారం మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు వద్ద జల మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఈ, గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డే శరణమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నీటి వనరులను సంరక్షించుకోవడంతో పాటు ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు గ్రామస్థులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వార్డ్ మెంబర్స్, ఆశ వర్కర్లు, మహిళలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# చన్‌గోముల్ పోస్టాఫీసు మరమ్మతులకు ఎంపీ హామీ





**వికారాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** పూడూరు మండల పరిధిలోని చన్‌గోముల్ గ్రామంలోని స్థానిక పోస్టాఫీసు భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు బీజేవైఎం నాయకుడు వడ్ల దేవేందర్ చారి తదితరులు గురువారం స్థానిక పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోస్టల్ డైరెక్టర్ రిప్పన్ డుల్లెట్‌కు ఈ విషయాన్ని సిఫారసు చేశారు. పోస్టాఫీసు భవనం పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, మరమ్మతులకు అవసరమైన చర్యలు చేపడతామని పోస్టల్ అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. దీంతో పోస్టాఫీసుకు త్వరలో మరమ్మతులు జరుగుతాయన్న ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేశారు.

# స్కూటీ ఢీకొట్టిన డిసిఎం వాహనం

ఓ వ్యక్తి మృతి ఇద్దరికీ తీవ్ర గాయాలు

వివరాలు వెల్లడించిన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్



**తాండూరు సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి :–** తాండూరు మండలం అంతారం గ్రామ సమీపంలోని బైపాస్ క్రాసింగ్ వద్ద ఎదురెదురుగా వస్తున్న స్కూటీ, డీసీఎం ఢీ కొనడంతో ఓ విద్యార్థి అక్కడికక్కడే మృతిచెందగ మరో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పట్టణ సీఐ పరమేష్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాండూరు పట్టణం ఎన్టీఆర్ కాలనీకి చెందిన సాత్విక్ అనే విద్యార్థి పెద్దేముల్ మండలం గొట్లపల్లి ఆదర్శ పాఠశాలలో చదువుతున్న వడ్డే శేఖర్, గోవర్ధన్ అనే విద్యార్థులను పాఠశాల ముగిసిన అనంతరం తిరిగి తాండూరు వైపు వస్తుండగా అంతారం సమీపంలోని బైపాస్ క్రాస్ రోడ్డు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనం ఢీ కొట్టడంతో అదుపుతప్పి స్కూటీ నడిపిస్తున్న సాత్విక్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందగా వడ్డే శేఖర్, కుందేల గోవర్ధన్ ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ విద్యార్థులను తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేసిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించిన్నట్లు వెల్లడించారు.కేసు నమోదు చేసిన పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన 19 మంది ఉపాధ్యాయులు

వెల్లడించిన మండల విద్యాధికారి ఇందుప్రియ

**తాండూరు సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం తో పాటు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 19 మంది ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనట్లు తాండూరు మండల విద్యాధికారి ఇందుప్రియ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు గౌసియా బేగం, అంతారం ప్రాథమికోనత పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రభావతి,జిన్ గుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురా లు శ్రీదేవి, ప్రభుత్వ నెంబర్ వన్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు శివనాగిని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాత తాండూర్ నెంబర్ 2 తెలుగు మీడియం పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రభావతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పాతతాండూరు ఉర్దూ మీడియం పాఠశాల ఉపాధ్యాయురాలు అయేషా జబిన్, చింతామణి పట్నం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సునీత, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పాత తాండూర్ నెంబర్ 2 పాఠశాల ఉపాధ్యాయుడు అరవింద్ కుమార్, కొత్లాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్వేత యాదవ్, వజ్రమాల,మల్ రెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీలత, కరణ్ కోట్ ప్రాథమిక పాఠశాల (బాలుర) ఉపాధ్యాయురాలు రజిని, పూజ, జినుగుర్తి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నర్సింలు, మల్కాపూర్ ప్రాథమిక పాఠశాల (గని ) ఉపాధ్యాయుడు భరత్ కుమార్, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయురాలు జరీనా బేగం,తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుడు సాయి చరణ్ ల ను ఎంపిక చేసినట్లు తెలిపారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

కలెక్టర్ దీపక్ తివారి ఘన నివాళి






**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఘనంగా నివాళులర్పించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూస్వామ్య దోపిడీ, అన్యాయానికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. అణగారిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆమె చూపిన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వినాయక చవితి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూర్, డీఆర్వో స్వర్ణలత, ఆర్డీవో వాసుచంద్ర, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి జయపాల్‌రెడ్డి, డీటీడీఓ జనార్ధన్, డీపీఆర్వో చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దళితులను అవమానిస్తే సహించేది లేదు

బీఆర్ఎస్‌ను దళితులు నమ్మొద్దు

ఎఎంసి వైస్ చైర్మన్ పి.మల్లేశం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కులం పేరుతో దూషించడం ద్వారా యావత్ తెలంగాణ దళిత సమాజాన్ని అవమానపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పి.మల్లేశం డిమాండ్ చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను ముట్టడించి దళితుల ఆగ్రహాన్ని తెలియజేశామని తెలిపారు. దళితులను అవమానించే వారిని శిక్షించడంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. జరిగిన ఘటనను ఖండించకుండా కొందరు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించే పార్టీలను, నాయకులను ప్రజలు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలో దళితులు బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉండాలని మల్లేశం కోరారు.

# వర్షాలు లేక ఎండిపోతున్న మొక్కజొన్న పంట.

**మోమిన్ పెట్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** వర్షాలు లేకపోవడం ఎండిపోతున్న మొక్కజొన్న పంటలు, ఆరుగాలం శ్రమించి పంటలు చేతికి వచ్చే సమయంలో, వర్షాలు





లేకపోవడం ఎండిపోతున్న మొక్కజొన్న పంట చేను ను చూసి రైతు లబోదిబోమంటున్నాడు. మోమిన్పేట మండల పరిధిలోని వెల్ చల్ గ్రామానికి చెందిన మాదాస్ అంబదాస్ తనకు ఉన్న పొలంలో మొక్కజొన్న పంటను వేసుకున్నాడు, మొక్కజొన్న పంట ఎదిగే సమయంలో వరుణ దేవుడు కరుణించకపోవడంతో కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్న రైతును ఆదుకునే దిక్కు ఎవరు అని అన్నమో రామచంద్రా అంటున్నాడు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి ఎండిపోయిన పంటలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని కోరుతున్నారు.

# కెరెల్లిలో ఉచిత వైద్య శిబిరం

ఎనిమిది విభాగాల నిపుణులచే వైద్య పరీక్షలు



**వికారాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** ధారూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో ఈ నెల 12న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహావీర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, వికారాబాద్, శ్రీ సత్యసాయి సేవా సమితి, కెరెల్లి సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు శ్రీ సత్యసాయి రూరల్ కమ్యూనిటీ సెంటర్‌లో శిబిరం జరుగుతుందని పేర్కొన్నారు. జనరల్ ఫిజీషియన్, జనరల్ – లాప్రోస్కోపిక్ సర్జన్, గైనకాలజిస్ట్, ఈఎన్‌టీ, నేత్ర, ఆర్థోపెడిక్, చర్మవ్యాధి, శిశు వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు. శిబిరంలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, వైద్య సలహాలు అందించనున్నందున కెరెల్లి, పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# బాంచన్ దొర నీ కాలుమొక్తా అనే వివాదానికి చరమగీతం పాడింది వీరనారి చాకలి ఐలమ్మ

**చాకలి ఐలమ్మ కేవలం ఒక పేరు కాదు ఆమె ఒకచరిత్ర**

**కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్**



**ఉప్పల్,సెప్టెంబర్ 10,ప్రజా జ్యోతి:** ఉమ్మడి చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ 41 వ వర్ధంతి ని తెలంగాణ మెడేలయ్య రజక సంఘం ఉప్పల్ అధ్యక్షులు కోలూరి శ్యామ్ వారి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన 41 వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చాకలి ఐల్లమ్మ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం,వీరోచితంగా పోరాటం చేసిన వీరనారి ఐల్లమ్మ అన్నారు.ఆనాటి తెలంగాణ సమాజాన్ని నిజాం పాలన మరోవైపు దొరల పెత్తనం భూస్వాముల,దౌర్జన్యాలు రాజ్యమేలుతున్న రోజుల్లో వెట్టిచాకిరీ, మహిళల పై వివక్షతకు గురిచేస్తున్న వ్యవస్థ పై ఒక్క మహిళగా తిరుగు బాటు పోరాటాన్ని ఐల్లమ్మ చ్టేసిందన్నారు. పేద రజక కుటుంబానికి చెందిన ఒక మహిళ దొరల పెత్తనాన్ని ప్రశ్నిస్తూ “నా కష్టంతో సాగు చేసిన భూమి నా హక్కు అని ప్రశ్నించింది. ఆ కాలంలో తెలంగాణ గ్రామాల్లో రైతులు, కూలీలు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై కమ్యూనిస్టు ఉద్యమం ప్రజలను సంఘటితం చేస్తోన్న సమయంలో ఆంధ్ర మహాసభ, తరువాత కమ్యూనిస్టు ఉద్యమం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను వెట్టిచాకిరి, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సమీకరించింది. ఐలమ్మ ఈ ఉద్యమం తో అనుబంధం ఏర్పరచుకుని తన పోరాటాన్ని మరింత విస్తరించి తన ఇంటిని కార్యాలయంగా మార్చి ఉద్యమం చేసిందని అన్నారు. తన కుటుంబాన్ని వేధించి అనేక ఇబ్బందులకు గురి చేసిన, మహిళలపై అఘాయిత్యాలు,దాడులు జరిపిన ఐలమ్మ వెనక్కి తగ్గలేదన్నారు. ఒక్కకుటుంబం కోసం ప్రారంభమైన పోరాటం అనేక పేద కుటుంబాల పోరాటానికి స్ఫూర్తిగా, ఒక మహిళా ధైర్యం తెలంగాణ ప్రాంతప్రజలకుఆత్మవిశ్వాసంగా మారిందన్నారు.అందుకే చాకలి ఐలమ్మ కేవలం ఒక పేరు కాదు ఆమె ఒక చరిత్ర అన్నారు. బాంచన్ దొర నీకాలుమొక్తా అనే వివాదానికి చరమగీతం పాడింది ఐల్లమ్మ,విస్నూర్ దేశు మ్క్ లను, దొరలను,గడీ ల నుండి తరిమి కొట్టి లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఐలమ్మ దని అన్నారు. వారి ఆశయాల బాటలో, ఇప్పుడున్న వ్యవస్థలో వెనుక పడిన బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని, దోపిడీ వ్యవస్థ ను ఎదిరించ వలసిన అవసరం వుందన్నారు ఐల్లమ్మ త్యాగం, పోరాటం తరతరాలుగా స్ఫూర్తి దాయకం అన్నారు.ఈ కార్యక్రమం లోతెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు,జ్యోతి ఉపేందర్,సుభద్ర బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , నేర్ధం భాస్కర్ గౌడ్,జల్లి మోహన్, కొక్కొండ జగన్ ముదిరాజ్,ఎద్దుల కొండల్ రెడ్డి, రామాంజనేయులు,సత్యరాజ్ గౌడ్,మాస శేఖర్, అల్లిబిల్లి మహేందర్, రవీందర్ గౌడ్, బాలేందర్,ఆటోబాలు యాదవ్ నవీన్ గౌడ్, మెడేలయ్య రజక సంఘం ఉప్పల్ అధ్యక్షులు కోలూరి శ్యామ్, జనరల్ సెక్రెటరీ భామండ్ల రాజు, కనకయ్య, శ్రీను, మల్లేష్ సాయి కిరణ్, రాకేష్,రవికుమార్ , మహేందర్, రాజు,సారయ్య లింగం, సదానందం మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేగూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..!

**సర్పంచ్ మంకాల శ్రీశైలం**



**నందిగామ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** చేగూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని సర్పంచ్ మంకాల శ్రీశైలం అన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరు గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. మన గ్రామం మన బాధ్యత అభివృద్ధి అనే నినాదంతో చేగూరు గ్రామాన్ని రంగారెడ్డి జిల్లాలోని నెంబర్ వన్ గ్రామ పంచాయతీగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్నారు అని గుర్తించి గ్రామపంచాయతీ నిధుల నుండి 1.5 లక్షలతో నూతన డ్రైనేజీ నిర్మాణాని ప్రారంభించారు. దీనివలన వర్షాకాలంలో ఇండ్లలోకి చేరే నీరు శాశ్వితంగా తొలగిపోయిందని అన్నారు. ప్రత్యేక దృష్టి పల్లె ప్రగతిలో భాగంగా ప్రతిరోజు చెత్తను సేకరణ మురుగు కాలువలను శుభ్రం బీచింగ్ పౌడర్ చల్లడం వంటి కార్యక్రమాలు పక్కన బందుగా నిర్వహిస్తున్నామన్నారు. తాగినీటి సరఫరాయి మెరుగు పరచడం కోసం వేసవిలో నీటి ఎదడి లేకుండా బోర్లు మరమ్మతు చేయించి మిషన్ భగీరథ నీటి సరఫరాయి క్రమం తప్పకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీధి దీపాలు మరమ్మతు గ్రామంలోని అన్ని వార్డులలో వీధి దీపాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామస్తులు కూడా సర్పంచ్ పని తీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మాదకద్రవ్యాలకు చెక్.. యువతకు రక్ష!

**మాదకద్రవ్యాలకు దూరంగా.. ఆరోగ్యకరమైన యువతే లక్ష్యం**



**అల్వాల్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)**”మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన కల్పించి, వారిని డ్రగ్స్‌కు దూరంగా ఉంచడమే లక్ష్యంగా అల్వాల్‌లో గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. “మత్తుపదార్థాలకు ‘వద్దు’ అని చెప్పండి” నినాదంతో బీఎస్ఎఫ్ఐ మెద్చల్--మల్కాజ్‌గిరి ఆధ్వర్యంలో శ్రీ అభ్యాస జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా అల్వాల్ ఎస్‌హెచ్‌ఓ ప్రశాంత్, ఎస్ఐ రాఘవేందర్ రెడ్డి విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను వివరించారు. డ్రగ్స్‌కు బానిసైతే ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు.“డ్రగ్స్ నాశనం చేస్తాయి.. జీవితాన్ని ఎంచుకోండి” అంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పరిసరాల్లో డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, ఆన్‌లైన్ మోసాల నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు పాటించాల్సిన భద్రతా నిబంధనలు, పోలీసుల సూచనలు గురించి కూడా వివరించారు.విద్యార్థులు, కళాశాల నిర్వాహకులు చురుగ్గా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# హయత్‌నగర్‌లో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్ సీజ్

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** అనుమతులు లేకుండా యథేచ్ఛగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై మల్కాజ్గిరి సర్కిల్ 14 హయత్ నగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే అక్రమార్కులపై చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేస్తున్నారు.ఎల్బీనగర్ జోన్ పరిధిలోని హయత్‌నగర్‌లో విజయవాడ జాతీయ రహదారికి సమీపంలోని హయత్‌నగర్--తొర్రూర్ రోడ్డులో సాయిబాబా టెంపుల్ వెనుక వైపు ఎలాంటి అనుమతులు పొందకుండానే షెడ్ నిర్మాణం చేపట్టారు. విషయం టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి రావడంతో హయత్‌నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ విజయలక్ష్మి ఆధ్వర్యంలో టిపిఎస్ సోమేష్,సిబ్బంది తో కలిసి అక్కడికి చేరుకుని నిర్మాణాన్ని పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నట్లు గుర్తించి అక్రమ షెడ్డును సీజ్ చేశారు. దీంతోపాటుగా వనస్థలిపురంలో అక్రమంగా నిర్మిస్తున్న మరో షెడ్డు కూడా సీజ్ చేయడం జరిగింది.

**ప్రభుత్వ ఆదాయానికి గండి**

అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల కేవలం నిబంధనల ఉల్లంఘనే కాకుండా ప్రభుత్వానికి రావాల్సిన వివిధ రకాల నిర్మాణ అనుమతుల ఫీజులు, ఇతర రుసుములు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని అధికారులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా అనధికార నిర్మాణాలు పెరిగితే భవిష్యత్‌లో ట్రాఫిక్, పార్కింగ్, డ్రైనేజీ, రహదారి విస్తరణ వంటి సమస్యలు మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.

**అక్రమార్కులను ఉపేక్షించం**

ఈ సందర్భంగా ఏసీపీ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా, నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే సీజ్ చేయడంతో పాటు నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హయత్‌నగర్ పరిధిలో ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు



జరుగుతున్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని,వాటిపై పరిశీలన చేసి చర్యలు చేపడతామని ఆమె తెలిపారు.అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమంగా వెంచర్లు వేస్తే చర్యలు తప్పవ్

**ఎంసీ పల్లి టీపీఓ ఇంచార్జ్ దేవేందర్ రావు**



**శామీర్ పేట్, సెప్టెంబర్ 10,(ప్రజాజ్యోతి)** మున్సిపాలిటీ అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్లు వేస్తే కఠిన చర్యలు తప్పవని మూడుచింతలపల్లి టౌన్ ప్లానింగ్ ఇంచార్జి దేవేందర్ రావు హెచ్చరించారు. గుట్టుచప్పుడు కాకుండా కొంతమంది అక్రమంగా నిర్మిస్తున్న వెంచర్‌ను గురువారం మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని లక్ష్మాపూర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ నిర్మాణం చేస్తున్న విషయం అధికారులు దృష్టికి వెళ్లడంతో మున్సిపల్ సిబ్బంది సహాయంతో ఆ వెంచర్ లో పాతిన రాళ్లు, ఫ్రికాస్ట్ లను ట్రాక్టర్ సహాయంతో ఆ నిర్మాణాలను నేలమట్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా సరే అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణాలు మరియు వెంచర్లు వేస్తే మున్సిపాలిటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వెంచర్ కూల్చివేతలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామంతాపూర్ పెద్ద చెరువు పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**ఆహ్వానం పలికిన హబ్సిగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి**

**పాల్గొన్న జోనల్ కమిషనర్ రాధికా గుప్త, హైడ్రా అధికారులు**






**ఉప్పల్,నెంబర్ 10,ప్రజాజ్యోతి:** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ గురువారం స్వయంగా పరిశీలించారు. ఆయనతో పాటు ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్త హైడ్రా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి రంగనాథ్ కు శాలువా కప్పి ఆహ్వానం పలికారు. పనుల పురోగతి, స్థానికులకు డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు వంటి వివరాలపై చర్చించారు. అనంతరం, కంది శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ. హైడ్రా చొరవతో ఏళ్లుగా సమస్యలు ఎదుర్కొంటున్న హబ్సిగూడ డివిజన్ స్థానికుల సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. ఏకంగా రూ. 19 కోట్లతో మొత్తం 18.23 ఎకరాల రామంతాపూర్ పెద్ద చెరువు చుట్టు పక్కల ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు గానూ ఆహ్లాదకరమైన పార్కు, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, ఓపెన్ జిమ్ వంటివి ఏర్పాటు చేస్తున్నందుకు గానూ డివిజన్ ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డి కి, అందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఉప్పల్ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. అనంతరం, హైడ్రా చేపట్టిన సుందరీకరణ పనుల పురోగతిని రంగనాథ్ తో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ సీనియర్ నాయకులు ధర్మా నాయక్, హబ్సిగూడ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 99 ఏళ్ల జీవన ప్రస్థానానికి ముగింపు

**శతాధిక వృద్ధుడు బేగరి పర్మయ్య కన్నుమూత**

**అంతారంలో విషాదఛాయలు.. పార్థివదేహానికి గ్రామస్తులు, బిఆర్ఎస్ నేతలు పాత్రికేయుల నివాళి**





**చేవెళ్ల సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం అంతారం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు బేగరి పర్మయ్య (99) బుధవారం కన్నుమూశారు. ఆయన ‘నమస్తే తెలంగాణ’ చేవెళ్ల విలేకరి ప్రవీణ్‌కుమార్ తండ్రి. 1927 జనవరి 1న అంతారంలో జన్మించిన పర్మయ్య.. 2026 సెప్టెంబర్ 9న తుదిశ్వాస విడిచారు.గ్రామంలో అత్యధిక కాలం జీవించిన వృద్ధుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. పర్మయ్య మృతి వార్తతో అంతారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరితో ఆప్యాయంగా మెలిగేవారని, ఆయనతో తమకున్న అనుబంధాన్ని గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు. చేవెళ్లకు చెందిన పాత్రికేయులు, వివిధ పార్టీల నాయకులు సైతం పర్మయ్య పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పర్మయ్య మృతి కుటుంబ సభ్యులతో పాటు గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. సుదీర్ఘ జీవితాన్ని పూర్తి చేసుకున్న ఆయన మృతి పట్ల గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# దళితుల జోలికి ఎవడు వచ్చినా వదిలిపెట్టం

**దళితులు నడిచారని రోడ్లు శుభ్రం చేయడమా...?**

**విలేకరుల సమావేశంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యాక్షులు వేముల మహేష్ గౌడ్**

**శామీర్ పేట్, సెప్టెంబర్ 10,(ప్రజాజ్యోతి)** రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత నాయకుడిని అవమానించడం దళిత సమాజ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం శామీర్ పేట్ లోని ఎన్ పిజీ వెంచర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడారు. దళితుల జోలికి ఎవడు వచ్చినా, దళితుల ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి మాట్లాడినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. అనుచిత వ్యాఖ్యలకు పాల్పడిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ సమీపంలో దళితులు నడిచారని పసుపు నీళ్లతో రోడ్లు శుభ్రం చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకుల దొరల అహంకారం, ఆధిపత్య మనస్తత్వం ప్రజలందరికీ అర్థమైందని మండిపడ్డారు.ఫామ్‌హౌస్‌లలో అన్ని వర్గాల ప్రజలతో పనులు చేయించుకునేటప్పుడు లేని కుల వివక్ష, ఒక దళితుడు ఉన్నత పదవిలో ఉంటే ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులు, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, కృష్ణా రెడ్డి, హరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి సత్యనారాయణ, శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, బీపీటీ రాజు తదితరులు పాల్గొన్నారు



# దొరల గుండెల్లో వణుకు పుట్టించిన వీరనారి ఐలమ్మ




**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 10 (ప్రజాజ్యోతి):** భూస్వాముల పెత్తందారీతనానికి, దొరల అరాచకాలకు ఎదురొడ్డి భూ పోరాటానికి నాంది పలికిన వీరనారి చాకలి ఐలమ్మ అని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి అన్నారు. ఐలమ్మ పేరు వింటేనే దొరల గుండెల్లో వణుకు పుట్టేదని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల సమితి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్-3 భూ పోరాట కేంద్రంలో నివాళి కార్యక్రమం నిర్వహించారు. మండల కార్యదర్శి కామ్రేడ్ అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముత్యాల యాదిరెడ్డి.. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాటలను తూటాలుగా మలిచి దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తికి చాకలి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు. కౌలుకు సాగు చేస్తున్న భూమిలో పండిన పంటను స్వాధీనం చేసుకునేందుకు దేశ్‌ముఖ్ వందలాది మందిని పంపినా, ఏమాత్రం వెనుకడుగు వేయకుండా వారిని ఎదుర్కొన్న ఐలమ్మ ధైర్యసాహసాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని చెప్పారు. ఐలమ్మను భయపెట్టేందుకు దొరల వర్గం అనేక రకాలుగా వేధింపులకు పాల్పడిందని, ఆమె ఇంటిని తగులబెట్టడంతో పాటు పంటను దోచుకెళ్లారని తెలిపారు. కుటుంబంపై తీవ్రమైన దాడులు, వేధింపులు జరిగినప్పటికీ ఐలమ్మ కుటుంబం ఎర్రజెండాను వీడలేదని పేర్కొన్నారు. పాలకుర్తి, జనగామ, ఉమ్మడి వరంగల్ ప్రాంతాల్లో రజాకార్లు, దేశ్‌ముఖ్‌లు, విసునూరు రామచంద్రారెడ్డి వంటి క్రూర భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో స్ఫూర్తిదాయక అధ్యాయమని యాదిరెడ్డి అన్నారు. నేటి తరానికి ఐలమ్మ పోరాట చరిత్రను తెలియజేసి, ఆమె స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహ, బీవోసీ జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, మండల కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు వట్టి నవనీత, డౌల రాములు, ఆవుల యాదగిరి, బాల్‌రెడ్డి, చెంచేటి సుజాత, ఇశ్వరయ్య, అలివేలు, బిచ్చు నాయక్, వీణ, మధు, చాకలి నర్సింహ, శ్రీధర్‌రెడ్డి, సంధ్య, కావేరి, నీల, షాహినా, క్రాంతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఎక్స్ ఖాతా ఆధారంగా అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన సీఎం రేవంత్ రెడ్డి

## రూల్ 168 కింద సభా హక్కుల ఉల్లంఘన నోటీసు



**ఉప్పల్,సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి :** సెప్టెంబర్ 9, 2026న తెలంగాణ శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నకిలీ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలోని పోస్టును ఆధారంగా చేసుకుని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కె. చంద్రశేఖర్ రావు ప్రతిష్టకు భంగం కలిగించేలా నిరాధార ఆరోపణలు చేశారని, పవిత్రమైన శాసనసభను తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ శాసనసభ నియమావళి రూల్ 168 కింద సభా హక్కుల ఉల్లంఘన నోటీసు అందజేశారు. ఈ మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కలిసి అసెంబ్లీ సెక్రటరీ రెడ్ల తిరుపతి కి సభా హక్కుల ఉల్లంఘన నోటీసును అందజేశారు. చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి "బీఆర్ఎస్ అంతర్జాతీయ కార్యదర్శి సంధ్యారావు" పేరిట ఉన్నట్లు పేర్కొన్న నకిలీ ఎక్స్ ఖాతాలోని పోస్టును శాసనసభ లో చదివి వినిపించారని వారు తెలిపారు. బీఆర్ఎస్‌లో లేని 'అంతర్జాతీయ కార్యదర్శి' పదవిని సృష్టించి, ఆ పేరుతో రూపొందించిన నకిలీ సోషల్ మీడియా ఖాతాలోని సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ముఖ్యమంత్రి స్వయంగా శాసనసభలో ప్రస్తావించడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని పేర్కొన్నారు. పవిత్రమైన చట్టసభలో అవాస్తవ, నిరాధార మరియు వాస్తవ విరుద్ధమైన సమాచారాన్ని ప్రదర్శించడం ద్వారా సభా గౌరవానికి భంగం కలిగించడం తో పాటు, సభ్యులను తప్పుదోవ పట్టించే పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపించారు. అందువల్ల నకిలీ ఎక్స్ ఖాతాలోని సమాచారాన్ని ఆధారంగా చేసుకుని శాసనసభలో వాస్తవ విరుద్ధమైన ప్రకటనలు చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పై రూల్ 168 కింద సభా హక్కుల ఉల్లంఘన నోటీసును అందజేశామని తెలిపారు. ఈ అంశాన్ని తక్షణమే పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ సెక్రటరీని వారు కోరారు.

# జీహెచ్ఎంసీలో బీజేపీ గెలుపే ధ్యేయం

## ఓల్డ్ బోయినపల్లిలో భారీగా యువత చేరిక

## ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం



**బోయిన్ పల్లి,సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయడానికి సిద్ధం కావడం ఆనందకరమైన విషయమని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లో రవికుమార్, భరత్, నాగరాజు, బార్గవి, తేజ, గిరిష్ నాయకత్వంలో వందలాది మంది యువత బీజేపీలో చేరారు. వారికి ఈటెల రాజేందర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. పెనంపై నుంచి పొయ్యిలో పడ్డట్లుగా ప్రజల పరిస్థితి ఉందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోందన్నారు. పెన్షన్ పెంపు, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సహాయం, విద్యార్థులకు విద్యానిధి వంటి హామీల అమలుపై ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. కాలనీలు, బస్తీల్లో ప్రజలు కొనుగోలు చేసి అనుమతులు తీసుకుని నిర్మించుకున్న ఇళ్లను అసైన్డ్ లేదా ప్రభుత్వ భూముల పేరుతో హైడ్రా ద్వారా కూల్చివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దీంతో ప్రస్తుత ప్రభుత్వం 'కూల్చివేత ప్రభుత్వంగా' ముద్రపడిందని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, పేదలకు ఇళ్లు, యువతకు ఉద్యోగాలు, సంక్షేమ పథకాల అమలు సాధ్యం కావాలంటే బీజేపీ బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఓల్డ్ బోయినపల్లిలో పెద్ద సంఖ్యలో యువత బీజేపీలో చేరడం శుభపరిణామమని అన్నారు. యువత, ప్రజలతో మమేకమై రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు, కూకట్‌పల్లి ఇంచార్జ్ కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, కార్యక్రమ నిర్వాహకులు తిరుపతి యాదవ్, డివిజన్ అధ్యక్షులు సంతోష్, పప్పు పటేల్, రఘు తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి :** వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్‌లో రజక సంఘం అధ్యక్షుడు నర్సింగ్ ఆధ్వర్యంలో జరిగిన చాకలి ఐలమ్మ వర్ధంతి సభలో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,యువ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారుఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు."మన భూమిని, మన కష్టం, మన పంట, మన హక్కులను ఎవడో గుంజుకుంటే ఊరుకోవద్దు, తిరగబడాలె" అని లోకానికి చాటిచెప్పింది ఐలమ్మ , బహుజన విప్లవ పోరాటాలకు ఐలమ్మ అందించిన స్ఫూర్తి కలకాలం నిలిచిపోతుందని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అరుణ్ పటేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజాక సంఘం అధ్యక్షులు నర్సింగ్ బి ఆర్ఎస్ నాయకులు డాక్టర్ చారి జాంగిర్ కాళివాసులు గడ్డం సాయి, శంకర్ యాకాంత్,సుధాకర్ వెంకటేష్ గుప్తా నవీన్ ఎల్లా చారి రజక సంఘం సభ్యులు మద్దూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి. ఎం అంజయ్య,మల్లేష్,లక్ష్మయ్య మడికట్ల శ్రీనివాస్, రాములు అశోక్,జి శ్రీనివాస్,కృష్ణ గౌడ్ మహేష్,యన్ సత్యనారాయణ అంబదాస్ ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో నివాళులర్పించుటకు పాల్గొన్నారు జరిగింది వీరందరికీ రజక సంఘం తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాను రజక సంఘం నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

## రెండు కార్లను ఢీకొట్టి.. పెట్రోల్ పంపు పరికరాలు ధ్వంసం

## బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు: ఇన్‌స్పెక్టర్ వై. అశోక్‌రెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 10 (ప్రజాజ్యోతి):** అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ పరిధిలోని బాటసింగారం భారత్ పెట్రోల్ పంపులో గురువారం ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. వేగంగా, నిర్లక్ష్యంగా నడిపిన ఆర్టీసీ బస్సు రెండు కార్లను ఢీకొట్టి అనంతరం పెట్రోల్ పంపులోకి దూసుకెళ్లడంతో పలు పరికరాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై బస్సు డ్రైవర్‌పై అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై.అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బైరూ రాజయ్య కుమారుడు బైరూ సందీప్ (37) గత ఐదేళ్లుగా బాటసింగారం భారత్ పెట్రోల్ బంక్ లో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు విధుల్లో ఉన్న సమయంలో ఉదయం సుమారు 10.45 గంటలకు దిల్‌సుఖ్‌నగర్ నుంచి చౌటుప్పల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ( టీఎస్ -11- యు ఏ -1188) డ్రైవర్ ప్రతాప్ రెడ్డి వేగంగా, అజాగ్రత్తగా బస్సును నడుపుతూ పెట్రోల్ పంపులో పెట్రోల్ పోయించుకుంటున్న ( టీఎస్ -26- ఏ-6526) షిఫ్ట్ డోజర్, ( టీఎస్ -07- జె ఏ-0657) బాలెనో కారును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు దెబ్బతినడంతో పాటు బస్సు పెట్రోల్ బంకు పరికరాలను ఢీకొట్టింది. దీంతో ఆయిల్ డిస్ప్లే, పెట్రోల్ గన్,పిల్లర్, విద్యుత్ వైర్లు తదితరాలు ధ్వంసమైనట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనపై పెట్రోల్ పంపు మేనేజర్ సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన హైర్ బస్సు డ్రైవర్ ప్రతాప్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వై.అశోక్‌రెడ్డి తెలిపారు.

# రూ.30 కోట్లతో హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు అభివృద్ధి

## ఉమ్మడి నాచారం డివిజన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్

## హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులో 30 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు





**ఉప్పల్, సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి :** హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువును రూ.30 కోట్లతో పూర్తి స్థాయిలో సుందరీకరణ చేస్తున్నట్లుగా చెప్పారు. హెచ్ఎంటి చెరువును గురువారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఉమ్మడి నాచారం కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. చెరువుని అభివృద్ధి, సుందరీకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రంగనాథ్ ను నాచారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు ఉప్పల్ నియోజకవర్గం లోని చెరువు లను 150 కోట్లతో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తున్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్ కి,కృష్ణ రెడ్డి,రామ్ రెడ్డి అశ్వద్ధామ రెడ్డి, హెచ్ఆర్ మోహన్,రమేష్ గౌడ్,మెతుకు శ్రీనివాస్ రెడ్డి,నరేష్,అశోక్,కృష్ణ యాదవ్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధన ఉద్యమంలో క్రిస్టియన్ జేఏసీ పాత్ర కీలకం

**నకిలీ జేఏసీల పట్ల అప్రమత్తంగా ఉండాలి: చైర్మన్ జిలుకర రవికుమార్ స్పష్టం**



**హైదరాబాద్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రైస్తవుల పక్షాన నిలిచి పోరాడిన ఏకైక సంస్థ 'తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ' మాత్రమేనని ఆ సంస్థ రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్ స్పష్టం చేశారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అప్పటి ప్రధాన జేఏసీ నేతలు ప్రొఫెసర్ కోదండరాం, శ్రీనివాస్ గౌడ్, దేవి వరప్రసాద్, అద్దంకి దయాకర్, మల్లెపల్లి లక్ష్మయ్య, స్వామి గౌడ్ తదితరులతో కలిసి క్రిస్టియన్ జేఏసీ చురుకైన పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి పది జిల్లాల్లో అనేక బహిరంగ సభలు, రాస్తారోకోలు, ధూంధాం వంటి ఉద్యమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర ఆవిర్భావం వరకు నిరంతరం పోరాడామని తెలిపారు. అయితే, ఉద్యమ చరిత్ర లేని కొందరు వ్యక్తులు ప్రస్తుతం కొత్తగా 'తెలంగాణ జేఏసీ' పేరిట తెరపైకి వస్తున్నారని, సమాజం వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. నాటి ఉద్యమంలో క్రిస్టియన్ల తరపున నిలిచింది తమ సంస్థ ఒక్కటేనని స్పష్టం చేశారు. ఈ ఉద్యమంలో క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దాసరి శ్యామ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల సారయ్య, చిలుకూరి రత్నరాజ్, ఖమ్మం ప్రసాద్, స్టీఫెన్, లుదియా పద్మతో పాటు కరీంనగర్ జిల్లా చైర్మన్ డి. జాన్, జాషువా, బి.ఎ. పాల్, ఉదయ్ కుమార్, సామ్యూల్ రాజ్, బాబన్న, జోసెఫ్ అబ్రహం, శైలేష్, జ్ఞానేందర్, రమేష్, ముప్పడి వెంకటేష్, జి. భాను, విశాల్ కుమార్, సురేందర్, బాలరాజ్, నోవా, తదితరులు పాల్గొని ఉద్యమాన్ని ముందుండి నడిపించారని ఆయన పేర్కొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత**



**మహబూబ్ నగర్ :** సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు, బాధితులు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత అన్నారు. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో జిల్లా న్యాయ సేవ సమితి కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి ఇందిర తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో జాతీయ లోక్ అదాలత్ గురించి పలు విషయాలు వెల్లడించారు. ఈ సంవత్సరంలో శనివారం జరిగే జాతీయ లోక్ అదాల త్ ను మహబూబ్నగర్ జిల్లా కోర్టు దేవరకద్ర కోర్టు జడ్చర్ల కోర్టు కలుపుకొని ఏడు బెంచీలు సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేశామన్నారు ఈ ఏడాది ఈ జాతీయాలోక్ ఆధాలత్ మూడవదని ఈ లోక్ అదాలత్ లో 4000 కేసులను గుర్తించామని ఇందులో ఇప్పటికే 200 కేసులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగ్గ అన్ని సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చెక్ బౌన్స్ కేసులు, యాక్సిడెంట్ కేసులు ఇన్సూరెన్స్ కేసులు బ్యాంకులకు సంబంధించిన ఫ్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. రాజీమార్గమే రాజ్య మార్గముగా ఈ జాతీయలో లోక్ ఆధాలత్ ను శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ లోక ఆధాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకుంటే కోర్టు ఫీజులు తిరిగి వాళ్లకి వాపస్ ఇవ్వబడతాయని అన్నారు. అదేవిధంగా జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ కార్యదర్శి ఆధ్వర్యంలో ఆది భూమి చారిటబుల్ ట్రస్ట్ ఫిర్యాదు మేరకు వనపర్తి జిల్లాకు చెందిన 12 మంది వెట్టి చాకిరి పని చేస్తున్న గిరిజనులను మా ప్రత్యేక టీం రక్షించడం జరిగిందని ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత గా తెలిపారు.

## కొత్తగూడెం బస్టాండ్ ఏరియాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.





**భద్రాది కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో గురువారం సాయంత్రం కొత్తగూడెం సీఐ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను ఆపి వాహనాల పత్రాలను పరిశీలించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సీఐ వాహనదారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని సీఐ అండ్ ఎస్సై పోలీస్ బృందం కోరారు.

## రామాంతపూర్ లో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపిఆర్





**ఉప్పల్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని రామంతాపూర్ చిన్న చెరువు దోబీఘాట్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది,ఈసందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం బానిస సంకెళ్లనుండి విముక్తికోసం సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపించిన వీరత్వం తెగువ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అని, తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనం అని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు, తెలంగాణ అస్తిత్వానికి పోరాట తత్వానికి నిదర్శనంగా చాకలి ఐలమ్మ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం అని వారి ఆశయ సాధనకు నిరంతరం కృషిచేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు,ఈ కార్యక్రమం లో రామంతాపూర్ రజక సంఘం సభ్యులు,అధ్యక్షుడు దానయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి రవి,ప్రధాన కార్యదర్శి జిత్తు, బిడ్డుపల్లి ప్రసాద్, శ్రీనివాస్, సత్యనారాయణ, భీమేష్, అరుణ్ సాయి, బాల్ రాజ్, చిన్న శంకర్, బుయిషాపతి,
కాంగ్రెస్ నాయకులు, ఆగి రెడ్డి, సుధాకర్ రెడ్డి, తౌఫిక్, జలీల్ పాషా, ఉపేందర్ రెడ్డి,అకరపు అరుణ్, సందీప్ రఫిక్, శ్రీకాంత్ యాదవ్, రాజి రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి ,గణేష్ నాయక్, గరిక సుధాకర్, అనిల్, బుక్క సురేష్, భావన గౌడ్ గారు,నాగరాజు గారు,నాగ శేషు,విజయ్, భాస్కర్,, ముత్యాల జంగయ్య, ముత్యాల బాబు,బాలయ్య బాబు,అరుణ్ సాయి, శామ్యూల్ అన్న, బెస్త భాస్కర్, షాగా శ్రీధర్, నయీం, సంజీవ, మాలు నాయక్,చింటు సలీం, సంధ్యా రాణి, మేంగా శోభ, అంబిక, శ్రీ లత, వరలక్ష్మి. పాల్గొన్నారు??

## అర్ధరాత్రి బీఆర్ఎస్ యువజన నేతల అరెస్టు లిపరమేష్, ఉపాధ్యక్షుడు వడ్ల కాళిదాస్ చారి

**ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధం**

**విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా అరెస్టులేంటి?**





**మొయినాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు పూసల పరమేష్, ఉపాధ్యక్షుడు వడ్ల కాళిదాస్ చారిని పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేయడం కలకలం రేపింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడించే అవకాశం ఉందన్న అనుమానంతో గురువారం అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో వారిని అదుపులోకి తీసుకుని మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వడ్ల కాళిదాస్ చారి మాట్లాడుతూ.. పరిపాలన చేతకాక ప్రతిపక్షాల గొంతును, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతును అరెస్టు చేయడం పిరికిపంద చర్య అని విమర్శించారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వం అరెస్టుల పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలిపే హక్కును అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఎమ్మెల్యేలను అరెస్టు చేయిస్తారని, బయట విద్యార్థులు తమ సమస్యలపై ప్రశ్నిస్తే వారిని కూడా అరెస్టు చేయిస్తున్నారని ఆయన విమర్శించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా, నిరసనలకు ముందే నాయకులను అరెస్టు చేయడం సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నాయని, ఫీజులు అందక విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు,

## సైబరాబాద్ పోలీస్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం

**నూతన సభ్యులకు సీపీ డా. రమేష్ అభినందనలు**




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా ఎస్సై శ్రీనివాస్ (హెచ్‌సీ--3046), ఉపాధ్యక్షుడిగా ఇన్‌స్పెక్టర్ శ్రీకర్‌బాబు (19435) ఎన్నికయ్యారు. ఎస్సై/ఏఎస్సై కేటగిరీలో ప్రియదర్శిని (3251), హెడ్ కానిస్టేబుల్ కేటగిరీలో కార్తిక్ శ్రీనివాస్ (3276), పోలీస్ కానిస్టేబుల్ కేటగిరీలో రాజేందర్ (5180) వైస్ ప్రెసిడెంట్లుగా ఎన్నికయ్యారు.వివిధ పదవులకు మొత్తం 29 మంది సభ్యులు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ ద్వారా సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు సూచించారు.

## చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి ఘనంగా



**అల్వాల్, సెప్టెంబర్ 10:** ప్రజా జ్యోతి ఓల్డ్ అల్వాల్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పేదలు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గోట్టిముక్కుల జ్యోతి శ్రీనివాస్ గౌడ్, శారద, సులోచన, నర్సమ్మ, అనసూయ, జయమ్మ, పద్మ, భవాని, శ్రీకాంత్, నవీన్, శ్రీనివాస్, గురుపాదం, జగన్నాథం, వంశీ, హరి, సుదర్శన్, మహేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జగదీశ్ తదితరులు పాల్గొన్నా

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మాజీ కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్, గుండారం శ్రీనివాస్ రెడ్డి,**



**ఉప్పల్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి** అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ. మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని 9 మంది అనారోగ్య బాధితులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.

## దొరల పెత్తనంపై తిరగబడిన వీరనారి ఐలమ్మ!



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబరు10 (ప్రజాజ్యోతి):** భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేతపట్టి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మంచి రాజేష్‌కుమార్ అన్నారు. చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ చింతలకుంటలోని ఐలమ్మ విగ్రహానికి మంచి రాజేష్‌కుమార్, బీజేపీ సీనియర్ నాయకుడు వజీర్‌కుమార్ గౌడ్, డివిజన్ సెక్రటరీ సట్టు చంద్రశేఖర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దొరల ఆధిపత్యాన్ని ధిక్కరించి, పేదలు--బలహీన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. భూమి కోసం ఆమె మడమ తిప్పని పోరాటం, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ఆమె అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవి, నిరంజన్, శ్రీనివాస్, సాయి, మహేష్‌తో పాటు మహిళలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులే మేలు

**మాజీ మంత్రి కేటీఆర్ కు మట్టి వినాయకుడి విగ్రహం అందజేత**





**ఉప్పల్, సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి :** ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మట్టి వినాయకుడి విగ్రహాన్ని అందజేయడం జరిగింది.ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి గత కొంతకాలంగా గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణహిత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తోందని తెలిపారు. ముఖ్యంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించేలా ప్రజలను ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు భాషపల్లి నిరంజన్ చారి మడ్డి యుగేందర్ రెడ్డి అలెగ్జాండర్ సంపత్ గౌడ్ రమేష్ గౌడ్తదితరులు పాల్గొన్నారు. "మట్టి వినాయకుడు -- పర్యావరణానికి రక్షణ, భక్తికి ప్రతీక"అనే సందేశంతో ప్రతి ఒక్కరూ పర్యావరణహిత వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.